


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 06 మార్చి 2026

పేజీలు 15


గుట్టు రట్టు అవడంతో తమ మీదకు రాకుండా ముందుగానే సస్పెన్షన్ వేటు

## అక్రమ వసూళ్ల వెనుక భారీ కుట్ర...!

కీలక సూత్రధారులు కాలేజీ అధికారులేనా...!?

అక్రమ ఉద్యోగులను రక్షించేందుకు రూ.అరకోటి వసూలు చేసినట్లు ఆరోపణ..

అర్హత లేని అక్రమ ఉద్యోగుల ఫైల్‌ను ముడుపులు తీసుకొని డి.యం.ఈ పంపినట్లు సమాచారం..

అనంతపురం మేజర్ న్యూస్






సూత్రధారులు గా గతంలో పనిచేసిన ఓ అధికారిణి ప్రస్తుత ఏ.డి ఉన్నట్లు అనుమానాలు..

తప్పులు ఉన్నా కూడా లక్షలు వసూలు చేసి అప్కాస్ లోకి విలీనం చేసిన అప్పటి ఏ.ఓ

అనంతపురం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అక్రమ వసూళ్ల కలకలం రోజుకో మలుపు తీసుకుంటూ ఆసక్తిగా మారింది. ఈ విషయం పై అధికారులు బూటకపు విచారణ చేసి కేవలం ముగ్గురిని మాత్రమే సస్పెండ్ చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. డబ్బు వసూలు వెనుక అసలు కారణం ఏమిటి అనే విషయాన్ని బయటకు రాకుండా డబ్బు వసూలు చేసిన వారిని సస్పెండ్ చేసి, అసలైన సూత్రధారులను పక్కనపెట్టారు.

### వసూళ్ల వెనుక వెలుగులోకి వచ్చిన నిజాలు

జిల్లా వైద్య కళాశాల లో గతంలో ఏజెన్సీ ల ద్వారా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టారు. వీరిలో అక్రమ మార్గం లో పదుల సంఖ్యలో ల్యాబ్ టెక్నీషియన్లు నియామకం అయ్యారు. ఏజెన్సీ ల ద్వారా నియామకం జరిపే క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు తప్పక పాటించాల్సి ఉంటుంది. అదేవిధంగా రిజర్వేషన్ రూల్స్, లోకల్ ఎంప్లాయిమెంట్ నిబంధనలు కూడా పాటించాల్సి ఉంటుంది.

04



## ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి..

**అహుడా గ్రీవెన్స్‌లో ఛైర్మన్ టిసి వరుణ్, వైస్ ఛైర్పర్సన్ విష్ణు చరణ్ ఆదేశం**

**సమీక్ష సమావేశంలో పలు సలహాలు సూచనలు..**

**అనంతపురం మేజర్, న్యూస్ ప్రతినిధి :** అహుడా గ్రీవెన్స్ కు వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్ పర్సన్ విష్ణు చరణ్ ఆదేశించారు. గురువారం స్థానిక అహుడ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం అహుడ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అహుడ పరిధిలోని ఎంఐజి లేఔట్లలో మౌలిక సదుపాయ కల్పన, అభివృద్ధి పనులను వేగవంతం చేయాల న్నారు. అనంతనగరంలో పింక్ టాయిలెట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అహుడ అనుమతి లేని లేఔట్లను క్రమబద్ధీకరించే విధంగా కార్య క్షేత్రంలోకి దిగాలని ఛైర్మన్ వరుణ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కెఎండి ఇషాక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుశ్యంత్, డి.ఈ రేవంత్, జేపీవో హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లలో మొదలైన చోరీలు..

మరో పక్కా రైల్వే కాలనీలలో కూడా...

కొట్టుచ్చినట్లు కనిపిస్తున్న సమన్వయ లోపం

చోద్యం చూస్తున్న సి సి కెమెరాలు...

వేసవి సీజన్ లో రైళ్లలో ప్రయాణీకుల రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో రైళ్లలో దొంగతనాలకు పాల్పడే రైలుదోపిడీ దొంగలు తమ చేతులకు పనులు చేపట్టడం మొదలైంది.

04



లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా గురువారం రాత్రి మహావిష్ణువు తల్పమైన ఆదిశేషుడిని వాహనంగా చేసుకొని తిరువీధుల్లో స్వామివారు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం శేష వాహనంపై ఆశీనులైన శ్రీవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

కదిరి, మేజర్ న్యూస్

## శేష వాహనంపై శ్రీవారు



04



మహావిష్ణువు తల్పంగా ఉండే ఆదిశేషుడు విష్ణుస్వరూపుడైన రాత్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికి వాహనంగా ఉపయోగపడ్డారు. యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంటపోత్సవానికి శ్రీవారు చేరుకున్నారు. ఆచార్య రిత్వికులు శేష వాహనంపై స్వామివారిని ఊరేగించారు. శ్రీవారి అలంకరణ భక్తులకు కనువిందు చేసింది. ఆదిశేషుడి వాహనమైన శేష వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు పట్టణ ప్రజలే కాక.. ఇతర ప్రాంతాలను భారీగా తరలివచ్చారు. విద్యుత్ దీప కాంతుల మధ్య కళ్ళు మిరుమిట్లు గొలుపేలా స్వామివారి అలంకరణను చూసి భక్తులు ముగ్ధులయ్యారు.

## నేడు సూర్య, చంద్ర ప్రభ వాహనంపై శ్రీవారు



05

## పామిడి రిజిస్ట్రార్ ఆఫీస్‌పై ఏసీబీ దాడులు



పామిడి మండలంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ఏసీబీ దాడులు నిర్వహించారు. అనంతపురం ఏసీబీ కార్యాలయంలో జుల్ ఫక్రుల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

**పామిడి మేజర్ న్యూస్ :** పామిడి సబ్ రిజిస్టర్ పరిధిలో ఉన్న ఒక ఇంటికి సంబంధిం చిన డాక్యుమెంట్ కోసము పామిడి సబ్ రిజిస్టర్ కుంచపు రాధాకృష్ణ 25000 లంచం డిమాండ్ చేయడం జరిగింది. ఆ క్రమంలో భాగంగా పామిడి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టర్ కు అసిస్టెంట్ గా వ్యవహరిస్తున్న చిన్న అలియాస్ వెంకటేష్ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ వారు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నాం ఆ 25000 డబ్బులు కూడా రికవరీ చేయడం జరిగింది అని ఏసిబి డీఎస్పీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

03

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



పామిడి మేజర్ న్యూస్ : గురువారం వెలగపూడి సచివాలయం నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని వారి కార్యాలయం నందు గుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం గుంతకల్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించిన కాలువలు కల్వర్టు లకు సంబందించిన వివిధ అంశాలను పవన్ కళ్యాణ్ దగ్గర ప్రస్తావించి వాటికి సంబంధించిన నిధులను విడుదల చేసి గుంతకల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు కోరినట్లు తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగానే నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా డిఎల్ఏటిఓ జయలక్ష్మి మాట్లాడుతూమహిళల అభ్యున్నతే ప్రపంచ పురోగతి అని జిల్లా డిఎల్ ఏ టి ఓ జయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిమిత్తం వచ్చిన బిఎల్ఎటిఓ జయలక్ష్మి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే ప్రపంచానికి మార్గదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె లేప్రోసి మరియు టీవీ రికార్డులను పరిశీలించారు అనంతరం పెద్దవడుగూరు జడ్పీ హైస్కూల్ నందు పిల్లలకు టిబి, వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం జడ్పీ హైస్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సందర్భంగా కేక్ కట్ చేసి బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ పుష్పలత డాక్టర్ సునీత మరియు జడ్పీ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సుధాకర్ బాబు. డి పి ఎం ఓ నాగన్న రామచంద్ర. సిహెచ్ఓ వెంకటలక్ష్మి. హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు. హెల్త్ అసిస్టెంట్ బాలగంగాధర్. పాఠశాల ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ వారోత్సవాల్లో హనిమిరెడ్డిపల్లి విద్యార్థులకు బహుమతులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో జేఎన్టీయూ రతన్ టాటా ఇనోవేషన్స్ సెంటర్ అనంతపురం లో జరిగిన జాతీయ సైన్స్ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు సైన్స్ పై వివిధ అంశాలలో పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎంపీయుపి హనిమిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు అయిన బి అక్షిత (5వ తరగతి) జూనియర్స్ విభాగంలో సస్టైనబుల్ డెవలప్మెంట్ త్రు సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశంలో మొదటి బహుమతి సాధించింది. అలాగే కె అభిలాష(7వ తరగతి) స్పేస్ టెక్నాలజీ ఇన్ ఇండియా అనే అంశంలో పోస్టర్ విభాగంలో మూడవ బహుమతి సాధించడం జరిగింది. వీరికి గైడ్ టీచర్లుగా వి అర్జున్ మరియు శివమ్మ వ్యవహరించారు. విద్యార్థుల విజయం పట్ల ఎంఈఓలు పి గోవిందరాజులు, హరికృష్ణ హనిమిరెడ్డిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి విద్యార్థులను అభినందించారు. గైడ్ టీచర్లైన వి అర్జున్, శివమ్మ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. విద్యార్థులు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలో కూడా విజయం సాధించాలని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గొడసలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలం ఆక్రమణపై మండలాధికారులకు ఫిర్యాదు

**స్థలం ఆక్రమించిన ఆక్రమణ దారుడుకు నోటీసు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి**

**పలుమార్లు పంచాయతి అధికారులకు తెలియజేసిన పట్టించుకోని వైనం**





డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని గొడసలపల్లి గ్రామ పంచాయతీ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాళీ స్థలమును అదే గ్రామానికి చెందిన కే. నల్లారెడ్డి తండ్రి మల్లేష్ పాఠశాలకు సంబంధించిన స్థలమును ఆక్రమించి బండలు పాతడంపై అధికారులు పలుమార్లు హెచ్చరించిన అక్రమదారుడుకు పట్టించుకోలేదని, ఈ విషయంపై ఇంచార్జి పంచాయతీ సోమనాథ్ వివరణ కోరగా ఇప్పటికే ఆక్రమణదారుడుకు నోటిస్ ఇంటికి అతికించామని పంచాయతీ కార్యదర్శి సోంనాథ్ తెలిపారు... ఉన్నత పాఠశాల స్థలం అక్రమనకు గురైన గ్రామ పంచాయతీ తీసుకుంటుందా లేదనే విషయం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది... ఆక్రమణకు గురైన స్థలాన్ని ఉన్నత పాఠశాలకు కేటాయించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## అంజన్న సేవలో యువ నాయకుడు కాలవ భరత్, పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయం లో గురువారం ఆంజనేయ స్వామిని రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు కాల్వ భరత్, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం మురడి ఎంపిటిసి సభ్యుడు తలారి గంగాధర్ కుమారుడు అనిల్ వివాహనీకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలిరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి , దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గోనబావి రమేష్, తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తీర్ణత శాతం పెంచేందుకు బాధ్యత వహించండి : డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్..



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ లక్ష్మన్న ఉపాధ్యాయులకు సూచించారు. ఈ మేరకు అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణశాతం పెంచేందుకు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి, ఉత్తమ మార్కులు పొందేందుకు ఉపాధ్యాయులు తగు చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.

**పాఠశాల పనితీరుని పరిశీలించారు :** గుమ్మగట్ట మండల విద్యాధికారి సోమశేఖర్‌తో కలిసి గుమ్మగట్టలోని ప్రాథమిక పాఠశాల మహాత్మా జ్యోతిరావ్ పూలే ఎంజెపి పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమశేఖర్, హెడ్మాస్టర్, ఉపాధ్యాయుల బృందం ఎంఈఓ స్టాప్ పాల్గొన్నారు.

## మద్దతు ధరతో పప్పు శనగ కొనుగోలు కేంద్రాలు : ఏ ఓ శ్యాంసుందర్ రెడ్డి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలంలోని రేగడి కొత్తూరు గ్రామంలో మద్దతు ధరతో ప్రభుత్వం పప్పు శనగ కొనుగోలు కేంద్రము గురువారం మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కేంద్రాన్ని వ్యవసాయ ఏవో శ్యామ్ సుందర్ రెడ్డి పరిశీలించి మాట్లాడుతూ గ్రామంలో 15 మంది రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మడానికి రిజిస్ట్రేషన్ చేసుకోగా, రూ. 5875 మద్దతు ధరతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. మండలంలోని నల్లరేగడి భూములు వున్న నాలుగు గ్రామాలలో పప్పు శనగ సాగు చేశారు. దాదాపు 242 ఎకరాలలో అనగా 98 హెక్టార్లలో పప్పు శనగ పంట రైతులు సాగు చేయడం జరిగినది. అక్టోబర్ మొదటి వారంలో సాగు చేసిన రైతులు జనవరి నెల ఆఖరిలో కోత కోసి అమ్ముకోవడం జరిగినది అక్టోబర్ నెల చివరివారంలో సాగుచేసిన రైతులు ఫిబ్రవరి మొదటి వారంలో కోత కోయడం జరిగినది ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించగా, గురువారం నుండి రైతుల నుండి శనగలు కొనుగోలు చేయ వీరికి 15 రోజులలోగా వారి ఖాతాలకి క్వింటాలుకు రూ. 5875 ప్రకారం నగదు జమ చేయడం జరుగుతుందనీ తెలిపారు .ఇంకనూ ఎవరైనా రైతుల



దగ్గర పప్పుశనగ ఈ సీజన్ లో సాగు చేసి ఉత్పత్తులు ఉంటే మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో,గ్రామ వ్యవసాయ సహాయకురాలు చౌడేశ్వరి,గ్రామ రైతులు ఈశ్వరయ్య, రామానాయుడు, రామాంజనేయులు, రామిరెడ్డి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అమర్నాథ్ రెడ్డి, నిర్మల పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి స్వామి వార్ల విగ్రహాల ఊరేగింపు



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలోని రాంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి దేవాలయానికి సంబంధించిన విగ్రహమూర్తులను గురువారం ఘనంగా ఊరేగింపుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనేకల్ గ్రామంలోని ప్రధాన పురవీధుల గుండా మహిళలు దీప జ్యోతులు పట్టుకుని భక్తి శ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు.భక్తులు అందరూ కలిసి “జై శ్రీరామ్” నినాదాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. మహిళలు దీపాలతో సాగిన ఈ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవానికి ముందు నిర్వహించిన ఈ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంచింది.

## పేకాట స్థావరంపై దాడి.. -నగదు స్వాధీనం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డిఎస్పి, రాయదుర్గం రూరల్ సిఐ ఉత్తర్వుల పై గురువారం మధ్యాహ్నం రాబడిన సమాచారము మేరకు బొమ్మనహాల్ ఎస్సై నబిరసూల్ వారి సిబ్బంది కురువల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 11మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 21250ల నగదును మరియు 52 పేక ముక్కలు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## టెన్త్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం : ఎంఈఓ





శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని ఆకులేడు గ్రామం లోని జెడ్పీహెచ్ఎస్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్ళి వారు ఎలా చదువుతున్నారోనని పరిశీలించినట్లు ఎంఈఓలు నరసింహా రాజు,శివప్రసాద్ లు తెలియజేశారు.వంద రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థుల చదువుల గురించి వారి తల్లి,దండ్రులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మార్కులు పెంచుకోవడానికి వారు సలహాలు,సూచనలు అందించారు.కొంతమంది విద్యార్థుల ఇండ్లను సందర్శించి పరీక్షా సమయంలో పిల్లలకు సెల్ ఫోన్ ,టీవీ సీరియల్స్ చూడకుండా చూడాలని విద్యార్థుల తల్లి,దండ్రులకు వారు సూచించారు.పరీక్షా సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోవింద రాజులు, జయరాములు,సీఆర్పీ రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.




# రాజగోపాల్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

### శేషయ్య నాయుడు మరణ వార్త విని కంటతడి పెట్టిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : టిడిపి సీనియర్ నాయకులు, ప్రస్తుత ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ చైర్మన్ ముత్తునేని రాజగోపాల్ చౌదరి అమ్మమ్మ మరణించి 15 రోజులకే, రాజగోపాల్ తండ్రి శేషాద్రి నాయుడు అనారోగ్య కారణాల వల్ల బెంగళూరులో చికిత్స పొందుతూ మరణించడంతో ముత్తునేని రాజగోపాల్ చౌదరి ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే చిరకాలపు మిత్రుడు రాజగోపాల్ తండ్రి మరణ వార్త విని ఎమ్మెల్యే సురేంద్రబాబు కంటతడి పెట్టారు. రాజంపేట సమీపంలో వారి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లికి శేషయ్య నాయుడు పార్థిహ దేహం తో పాటు ఎమ్మెల్యే సురేంద్రబాబు కుటుంబ సభ్యులు వారి స్వగ్రామానికి వెళ్లి అంతక్రియలో పాల్గొన్నారు. శేషయ్య నాయుడు అంత్యక్రియలకు ఎంతోమంది ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్ ఆర్ సి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ నా మిత్రుడు రాజగోపాల్ తండ్రి శేషాద్రి నాయుడు మరణం నన్ను కలచివేసిందని, ఎన్నో సంవత్సరాల నుండి మా కుటుంబాలకు పెద్ద దిక్కు అయినటువంటి శేషాద్రి నాయుడు మరణం మా కుటుంబాలను కలిసి వేసిందన్నారు. ముత్తునేని రాజ గోపాల్ చౌదరి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజే శామని, ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, శేషాద్రి నాయుడు ఆత్మశాంతి చేకూరాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆ పరమాత్ముని వేడుకున్నారు.

# అంజన్న సేవలో రాయదుర్గం గ్రామీణ సీఐ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం రాయ దుర్గం గ్రామీణ సిఐ కే. వెంకటరమణ ఆంజనేయ స్వామి దర్శించుకున్నారు... ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆయనను సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, పోలీసులు గంగన్న, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యుల ఎన్నిక



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని టౌన్ బాప్టిస్ట్ చర్చ్, మస్తాన్ పేట నందు నూతనంగా యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. క్రైస్తవుల సంక్షేమంకై నిరుపేదలకు చేయూత నిచ్చేందుకు సొసైటీ ఆవిష్కరించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా బిషప్ బూ దాల గోబ్రియల్, ఉపాధ్యక్షులుగా అనిల్ బాబు, జనరల్ సెక్రటరీగా రెవరెండ్ గిద్యోన్, జాయింట్ సెక్రటరీగా నగేష్ పాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ డేవిడ్, కోశాధికారిగా బ్రదర్ యోహన్, అసిస్టెంట్ సెక్రటరీగా పాస్టర్ మోసెస్, పాస్టర్ జాషువా, ఈసీ మెంబర్స్ గా మార్కు బ్రదర్ అనిల్, కిషోర్ కుమార్, రాజు, గౌరవ సలహాదారులుగా జయరాజ్, కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని క్రైస్తవులు, క్రైస్తవ సంఘాల పెద్దలు, దైవజనులు జెట్లీ ప్రభుదాస్, ఇమ్మానియేల్, మోషేస్, తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు నాణ్యమైన విద్యా బోధన చేయాలి

### మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని బోడిసానిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్దేశత మెనూ అనుసరించాలని, పిల్లలకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని సూచించారు. బడి పిల్లలకు ఆయన చేతుల మీదుగా భోజనం అందించారు. అనంతరం గ్యారంటీ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. బోధనపై ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ మహబూబ్ బాషా, ఉపాధ్యాయుని కృష్ణవేణి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మరక్షణపై అవగాహన కలిగి ఉండాలి



### ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాలికలు ఆత్మ రక్షణపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు తెలిపారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు ఎస్సై జనార్ధన్ నాయుడు స్వీయ రక్షణ పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం బాలికలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పై మహిళా కానిస్టేబుల్ చేత అవగాహన కల్పించారు. ఆకతాయిల చేష్టలు పసిగట్టి తమను తాము రక్షించుకునేందుకు ప్రత్యేక తర్ఫీదు కలిగి ఉండాలని గుర్తు చేశారు. ముఖ్యంగా బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని, బాల్య వివాహాలు నేరమని గుర్తు చేశారు. లైంగిక వేధింపులను దీటుగా ఎదుర్కోవాలని, అలాంటి చర్యలపై పోలీసులకు సమాచారం చేరవేయాలని అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా రూపొందించిన వీడియోలను కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గురుకులం పాఠశాల బోధన సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

# రుసుము వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలము



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : దుకాణాలకు సంబంధించిన రుసుము వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలం వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంతకల్ పురపాలక సంఘమునకు సంబంధించిన ఆదాయ వనరులు దిన, వారపు మార్కెట్, మాంసపు అంగళ్లు, పశు మంసపు దుకాణాలు, మేకలు గొర్రెల మాంసపు అంగళ్లు, ప్రతి దినము రుసుము వసూలు చేసుకోను హక్కు 2026, 27 సంవత్సరమునకు లీజుకు ఇచ్చుటకు ఈనెల 7 వ తేది శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయం నందు బహిరంగ వేలము వేస్తున్నట్లు తెలిపారు.

# నేటి నుంచి సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

### 7న అవార్డుల ప్రదానోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు - కరస్పాండెంట్ మారెన్న



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెలుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేటి నుంచి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ( సైన్స్ ఇన్నోవేషన్ ) నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మారెన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ తరగతి గదిలో మొలకెత్తిన ఓ చిన్న అంశమే ప్రపంచ గమనాన్ని శాస్త్రం దిశగా దూసుకెళ్లేలా చేస్తుందన్నడంలో అతిశయోక్తి లేదు.దేశ ప్రగతి ఆర్థిక అభివృద్ధి, ఆహారం, ఆరోగ్యం, అవసరాలకు నూతన ఆవిష్కరణలకు అద్దం పట్టేదే వైజ్ఞానిక రంగం. పిల్లల్లో చిన్ననాటి నుండే విద్యా వైజ్ఞానిక నైపుణ్యాన్ని పెంపొందించి వారి ఆలోచనను పదును చేయాలనే లక్ష్యంతో సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం 2015 నుంచి ప్రతి సంవత్సరం విద్యార్థుల చేత ఉపాధ్యాయుల సహకారంతో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా నేటి నుంచి విద్య వైజ్ఞానిక ప్రదర్శన ( సైన్స్ ఇన్నోవేషన్ ) నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మరసటి రోజు 7వ తేది శనివారం విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు అవార్డుల ప్రధానోత్సవం, విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కావున తల్లిదండ్రులు, నాయకులు, అధికారులు, మేధావులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు విద్యార్థులు మా చిన్నారులు తయారుచేసిన సైన్స్ నమూనా ప్రదర్శనలను తిలకించి తగిన సలహాలతో విద్యార్థులను ప్రోత్సహించగలరని పాఠశాల కరస్పాండెంట్ మారెన్న కోరారు.

# టవర్‌లో మంటలు.. సమయానికి స్పందించిన స్థానికులు



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలో సెల్ టవర్ పవర్ సప్లై రూమ్ కి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని నేషనల్ స్కూల్ సమీపంలో ఉన్న టవర్ రూమ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. టవర్ రూమ్ నుంచి పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అక్కడికి చేరుకుని తక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక యువకులు ధైర్యంగా ముందుకు వచ్చి నీరు మరియు అందుబాటులో ఉన్న ఇతర సాధనాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. వారి చాకచక్యంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించకుండా అడ్డుకోవడంతో సమీపంలోని భవనాలు, ఇళ్లు ప్రమాదం నుంచి తప్పించుకున్నాయి. ఈ ఘటనతో కొద్దిసేపు ప్రాంతంలో ఆందోళన నెలకొంది. అయితే స్థానికుల సమయోచిత చర్యల వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఉపశమనంగా మారింది. అయినప్పటికీ టవర్ రూమ్‌లో కొంత ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై అధికారులు మరింత వివరాలు సేకరిస్తున్నారు.

# ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన కళ్యాణ చక్రవర్తి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ విభాగానికి నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమితులైన కళ్యాణ చక్రవర్తి గురువారం అధికారి కంగా బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో సిబ్బంది, అధికారులు ఆయనకు స్వాగతం పలికి అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు సమర్థవం తంగా అమలు చేయడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని, పారదర్శకతతో పనులు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని నాగులగుడ్డం తాండాలో జరిగిన ఘర్షణలో గాయపడిన టిడిపి నాయకుడు రమేష్ నాయక్ ,జనసేన నాయకుడు రామాంజనేయులు నాయక్ ను అనంతపురం సర్వజన ఆసుపత్రిలో పరామర్శించినట్లు టిడిపి మండల కన్వీనర్ మారుతి నాయుడు తెలియజేశారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.బాధితులకు టిడిపి నాయకులకు,కార్యకర్తలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఎప్పుడు అండగా వుంటారని తెలియజేశారు.

# ఆవును చంపేసిన గ్రామస్తులు



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం దర్గా హోన్నూర్ గ్రామంలో దర్గాకు సంబంధించిన ఆవు జనాలపై దాడి చేస్తుండడంతో గ్రామస్తులు గురువారం చంపేశారు. దర్గాకు సంబంధించిన ఆవు ప్రజలపై దాడి చేయడంతో, దాడికి గురైన వారు కోపంతో కొడవలితో చంపేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

# పామిడి రిజిస్ట్రార్ ఆఫీస్‌పై ఏసీబీ దాడులు



▸▸ మొదటి పేజీ తరువాయి

ఏ అధికారైన వారు చేయాల్సిన పనికి డబ్బులు డిమాండ్ చేస్తే అనంతపూర్ ఏసీబీ డిఎస్పికి లేదా ఇన్స్పెక్టర్ కి వారి నెంబర్లు కూడా తెలియజేస్తాం అలాగే టోల్ ఫ్రీ నెంబర్ కూడా కాల్ చేసి తెలపగలరని ఏసీబీ అధికారులు తెలిపారు.

# చెత్త వ్యాఖ్యలు చేయడం మేయర్ కే చెల్లుతుంది : టిడిపి నేతలు ధ్వజం




అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : నగరంలో చెత్త గురించి చెత్తమాటలు మాట్లాడడం మేయర్ వసీంకే చెల్లుతుందని టిడిపి నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ ఫిరోజ్, డైరెక్టర్లు పరమేష్, పోతుల లక్ష్మినరసింహులు, బొమ్మినేని శివ కార్పోరేటర్ బాలాంజినేయులు, జనబలం బాబా, కురుబ నారాయణస్వామి, సాకే లక్ష్మి నరసింహులు, పొట్లూరి కేశవనాయుడు, వన్నూరప్పలు ధ్వజమెత్తారు. గురువారం వారు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. మేయర్ స్థానంలో ఉండి అధికారులకు చెప్పి పనులు చేయించాల్సింది పోయి మీడియా సమావేశం ఏర్పాటు చేసి నగరంలో చెత్త పేరుకుపోయిందని చెప్పడం సిగ్గు చేటన్నారు. మీకు నగర పారిశుద్ధ్యంపై బాధ్యత లేదా, మీరు నగర ప్రథమ పౌరుడా కాదా అని వారు ఘాటుగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేష వాహనంపై శ్రీవారు

(మొదటి పేజీ తరువాయి)

గోవిందా గోవిందా అంటూ స్వామివారిని భక్తులు దర్శించుకుని తన్మలయ్యారు. స్వామివారి పల్లకి ముందు కళాకారులు కోలాటం భజనలు వేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమానికి దారులుగా యాదాళం శంకరనారాయణ శెట్టి కుమారులు యాదా ళం శ్రీనివాసులు, యాదాళం సూర్య,యాదాళం బాలాజీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. స్వామి వారి ఉత్సవం సందర్భంగా కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ డీవీ నారాయణరెడ్డి, అప్ గ్రేడ్ సి ఐ నిరంజన్ రెడ్డి, రూరల్ సీఐ నాగేంద్ర, ఎస్సైలు పోలీస్ సిబ్బంది చేపట్టారు.

## నాట్య మయూరి లై మురిపించిన చిన్నారులు

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి రోజు స్వామివారి ఒక్కో అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయం క్రిక్కిరిసిపోతోంది. భక్తులు కోసం ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. చిన్నారులు కాదు నాట్య మయూరిలంటూ వారిని భక్తులు కొనియాడడం జరిగింది. స్వామి వారి బ్రహ్మ రథోత్సవం దగ్గర పడుతున్న కొద్దీ స్వామివారి దర్శనం కోసం భక్తులు పోటేత్తుతున్నారు. తిరువీధులు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.





# రైళ్ళలో మొదలైన చోరీలు...

**రైల్వే అధికారులు రైల్వే ప్రాంతాల్లో ఎక్కడెక్కడ సి సి కెమెరాలు ఏర్పాటు చేశారో వాటిని పరిశీలించేందుకు ప్రయత్నిస్తే చోరీలకు పాల్పడిన విజువల్స్ కనిపించక పోవడం ఇక్కడ గమనార్హం.**



**చోద్యం చూస్తున్న సిసి కెమెరాలు.**

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:**

వేసవి సీజన్ లో రైళ్ళలో ప్రయాణీకుల రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో రైళ్ళలో దొంగతనాలకు పాల్పడే రైలుదోపిడీ దొంగలు తమ చేతులకు పనులు చేపట్టడం మొదలైంది. గుంతకల్లు జంక్షన్ శివారులోని మల్లప్పగేట్– గుంతకల్లు మధ్య బుధవారం ఉదయం జైపూర్ నుండి మైసూరు వెళ్ళే నంబర్ 12976 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లో తెలంగాణలోని మంచిర్యాల నుండి బెంగళూరు వెళుతున్న కుటుంబానికి చెందిన సౌందర్య మెడలోని రెండున్నర తులాల బంగారు చైన్ తస్కరించేదుకు ఓ దుండగుడు ప్రయత్నించగా జరిగిన తోపులాటలో చైన్ విరిగిపోవడంతో మిగిలిన తులం బంగారం చైన్ ను దుండగుడు తీసుకొని పారిపోయాడు. అలాగే గుంటూరు నుంచి కాచిగూడ వెళ్తున్న మరో రైలులో కర్నూలు స్టేషన్ సమీపంలో సురేఖ అనే ప్రయాణికురాలి మెడలోని రెండు తులాల బంగారు చైన్ ను తస్కరించినట్లు బాధితులు రైల్వే పోలీసులకు ఫిర్యాదులు చేశారు. రైళ్ళలో బందోబస్తు విధులు నిర్వహించే ఎస్కార్ట్ లేని విషయాన్ని గమనించి అదునుచూసి దుండగులు చోరీలకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈమధ్యకాలంలో గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో కూడా చోరీల సంఖ్య గ్రాఫ్ క్రమేణా పెరుగుతుంది. ముఖ్యంగా ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి, స్థానిక పోలీసుల మధ్య సమన్వయలోపం కారణంగా దుండగులు ఇటీవల కాలంలో రైల్వే ప్రాం తాల్లో గుర్తు తెలియని వ్యక్తుల సంచారం కూడా ఎక్కువైంది. అయితే రైల్వే కాలనీలు, లేకపోతే రైళ్లు. ఓపక్క రైల్వే కాలనీవాసులు, రైలు ప్రయాణికులు భయాందోళనలకు గురౌతున్నారు.

**మరో పక్క రైల్వే కాలనీలలో కూడా...**

**కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న సమన్వయ లోపం**

ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు ప్రయాణీకుల రక్షణకై రైళ్ళలోను రైల్వే కాలనీలలో గట్టి భద్రత,గస్తీ ముమ్మరం చేయడంతో పాటు సిసి కెమెరాలు పనిచేసే విధంగా, కాలనీలలో గట్టి నిఘా వ్యవస్థ, గస్తీ చర్యలు తీసుకోవాలని రైల్వే వినియోగదారులు,స్థానికులు కోరుతున్నారు.

**ఇదిలావుండగా గత కొంతకాలంగా రైల్వే పరిసరాల్లో, కాలనీలలోని ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు (సిసి కెమెరాలు) పనిచేయడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రైల్వే సిబ్బంది తాము వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలు పుటేజీల ఆధారంగా పోలీసులు విచారణలు చేస్తున్నారు.**

గుంతకల్లు రైల్వే సౌత్, నార్త్ కాలనీల లోని ప్రాంతాలైన వివినగర్, ప్రభాత్ నగర్, హనుమాన్ నగర్, ట్విన్ లైన్, అరవింద్ నగర్, శాంతినగర్, లతోపాటు రైల్వే కుటుంబాలు అధికంగా నివసించే పోర్టర్స్ లైన్, విద్యానగర్, బెంచికొట్టాల, మొహిద్దీనాబాద్ తదితర ప్రాంతాలలో ఇటీవల కాలంలో గుర్తుతెలియని వ్యక్తులు, వివిధ కారణాలు చెబుతూ క్వార్టర్స్ లలో చొరబడి దొరికినంత దోచుకోపోతున్నట్లు కాలనీ వాసులు అంటున్నారు. ఇళ్ళల్లో, క్వార్టర్స్ లలో పురుషులులేని సమయాల్లో తాము చెత్త సేకరణ, అనాధశ్రాయాల, వృద్ధాశ్రమాల నిర్వహణకై విరాళాల సేకరణ, త్రాగునీరు అడగటం వంటి కారణాలు చెప్పడంతో మహిళలు ఇంటిలోకి వెళ్లి వచ్చేలోపు తమ పని ముగించుకుని పరార్ అవుతున్నారన్న ఆరోపణలున్నాయి. కాలనీలలో తిరగడం తాళాలు వేసిన ఇళ్ళను లక్ష్యం చేసుకొని అదునుచూసి తాళాలు పగులగొట్టి ఇళ్ళల్లో చొరబడి దొరికినకా టికి దొరికినంతగా దొంగిలించుకోపోవడం, రైల్వే పరిసరాల్లో ద్విచక్ర వాహనాల చోరీలు సైతం ఎక్కువగా జరుగుతున్నాయని రైల్వే కార్మికులు చెబుతున్నారు. గుంతకల్లు రైల్వే ప్రాంతాల్లో నిత్యం జరుగుతున్న సంఘట నలు.ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతున్న రైల్వే అధికారులు కాలనీల లో గస్తీ ఏర్పాట్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.

# అక్రమ వసూళ్ల వెనుక భారీ కుట్ర..!

(మొదటి పేజీ తరువాయి)

కేడర్ కు తగ్గ విద్యార్హత తప్పనిసరి గా ఉండాలి. ఇన్ని నియమాలు ఉండగా ప్రభుత్వ నియమాలు ఉల్లగించి అప్పట్లో నియామకాలు పాటించారు. 2010 లో అర్హత సాధించిన ఓబులేసు కు 2007 లో ఉద్యోగం కల్పించారు. అనంతపురం జిల్లా నిరుద్యోగులను పక్కన పెట్టి నాన్ లోకల్ జోన్ వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. దీనికి తదుపరి వీరికి కంట్యూనేషన్ ఆర్డర్ లేకుండా కళాశాల అధికారులు కాసులకు కక్కుర్తిపడి కొనసాగింపు చేయడం జరిగింది. సగం మంది ల్యాబ్ టెక్నీషియన్ వద్ద ఆర్డర్ కాపీ లు కూడా లేవు అని తెలుస్తోంది. దీనిపై హై కోర్టు ఆదేశాలు కూడా వీరికి వ్యతిరేకంగా రావడం జరిగింది.ఇదిలా ఉండగా 2019 లో ఏజెన్సీ లు రద్దు చేసి అప్కాస్ విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సరైన సమయం అని అప్పటి కాలేజీ సిబ్బంది ఏ.వో గా పనిచేసిన అధికారిణి ప్రస్తుత ఏ.డి సాయి గ్రేస్ ఈ తప్పులను బయటకు రాకుండా కమిటీ ముందు ఉంచకుండా ఓబులేసు లాంటి అర్హత లేని ఉద్యోగులను, ఇతర అక్రమ ఉద్యోగులను తప్పులు ఉన్నా కూడా డబ్బులు వసూలు చేసి అప్కాస్ లోకి విలీనం చేయడం జరిగింది. అప్కాస్ విలీనం తర్వాత తప్పులు బయటికి రాకుండా వీరికి కాంట్రాక్ట్ లోకి విలీనం చేసుకోవడానికి ప్రయత్నించాలని తెలిపినట్లు సమాచారం. తరువాత వచ్చిన ఏ.డి స్వయంగా సంతకం చేసి తప్పులను కప్పిబుచ్చి అర్హత లేని ఉద్యోగులను కాంట్రాక్ట్ లోకి విలీనం చేయడానికి డబ్బు వసూలుకు ప్రేరేపించి వీరి తప్పుడు ఫైల్ ను డి. యం. ఈ కు పంపడం జరిగింది . వాటి ఆధారాలు పై ఇప్పుడు విస్తృత స్థాయిలో చర్చ జరుగుతోంది. ఇన్ని తప్పులు ఉన్నా ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగుల ఫైల్ ను డీ.యం.ఈ కు ఎలా పంపారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. డీ యం ఈ అధికారులు ఈ ఫైల్ ను రాష్ట్ర ప్రభుత్వం కు పంపగా ఫైనాన్స్ డిపార్ట్మెంటు వారు వీరి ఫైల్ పరిశీలించి వీరి నియామకాలు అక్రమం, కంటిన్యూషన్ ఆర్డర్ లు లేవు, అసలు వీరికి రోస్టర్ పాయింట్లు, ఆర్డర్ కాపీ లు కూడా లేవంటూ తేల్చి చెప్పేసింది. అప్పటివరకు కళాశాల సిబ్బందికి, ఇతరత్రా వారికి ఫైల్ మూవ్మెంట్ కు ఖర్చు అయిపోగా మిగిలిన అరకొర డబ్బును కొంతమందికి వెనక్కు ఇవ్వడం జరిగింది. అధికారుల వలన మిగిలిన వారు డబ్బు నష్టపోయారని తెలుసుకొని వసూలు చేసిన వారిపై ఒత్తిడి తీసుకురావడం తో విషయం వెలుగులోకి వచ్చింది.



In this regard, I am to submit that the details of the Lab Technicians are working on out sourcing basis in this institution as follows.

| Sl No | Name of the Lab Technician | Dt of Birth | Dt of joining | Remuneration being paid as per G.O.Ms.No.7, dt.17/01/2022. |
|---|---|---|---|---|
| 1 | VENUGOPAL THOTA | 15-06-1979 | 07-01-2001 | 21,500/- |
| 2 | A MURTHY | 14-07-1978 | 16-05-2002 | 21,500/- |
| 3 | BALARAJU ABBILI | 06-04-1982 | 16-06-2002 | 21,500/- |
| 4 | AVVARI MAHESH | 20-03-1975 | 11-08-2002 | 21,500/- |
| 5 | MADAN MOHAN V | 22-07-1980 | 06-11-2002 | 21,500/- |
| 6 | SHAILESHKUMAR L | 04-06-1978 | 06-11-2002 | 21,500/- |
| 7 | VENKATESH K | 01-03-1981 | 05-12-2002 | 21,500/- |
| 8 | DASANAYAK T | 01-07-1981 | 05-12-2002 | 21,500/- |
| 9 | KIRANKUMAR DEVADULA | 01-06-1984 | 05-12-2002 | 21,500/- |
| 10 | TRILOKANATHA REDDY KAPU | 10-05-1981 | 09-12-2002 | 21,500/- |
| 11 | V GANGAMMA A | 01-06-1968 | 06-09-2003 | 21,500/- |
| 12 | OBULA PRASAD PARNAPALLI | 01-03-1981 | 12-01-2004 | 21,500/- |
| 13 | A MASOOD VALI H | 25-04-1982 | 13-01-2004 | 21,500/- |
| 14 | HIDAYUTHULLA NEELI | 05-07-1983 | 13-01-2004 | 21,500/- |
| 15 | LOKESWARA REDDY N | 10-07-1983 | 14-01-2004 | 21,500/- |
| 16 | ROSHAN JAMEER S | 30-05-1985 | 22-01-2004 | 21,500/- |
| 17 | NAGA RAJU C | 15-05-1985 | 09-03-2004 | 21,500/- |
| 18 | SIVA KUMAR B | 05-04-1985 | 10-04-2004 | 21,500/- |
| 19 | KRISHNANANDA SUNIL ETTA | 08-04-1985 | 12-05-2004 | 21,500/- |
| 20 | C MAHABOOB BEE M | 15-08-1977 | 01-06-2004 | 21,500/- |
| 21 | BHARATHI P | 22-06-1983 | 01-03-2006 | 21,500/- |
| 22 | YERRISWAMY CHANGALA | 01-05-1980 | 01-03-2006 | 21,500/- |
| 23 | RANGA REDDY B | 15-04-1984 | 01-03-2006 | 21,500/- |
| 24 | RAMA KISHORE S | 10-06-1980 | 01-03-2006 | 21,500/- |
| 25 | NAGA RAJU K | 21-05-1972 | 01-03-2006 | 21,500/- |
| 26 | SHEIKSURYASULTAN | 28-06-1986 | 10-03-2006 | 21,500/- |
| 27 | BHAGIRATHA REDDY K | 06-05-1984 | 06-06-2007 | 21,500/- |
| 28 | JAGADEESH O | 16-10-1980 | 07-06-2007 | 21,500/- |
| 29 | NAGARJUNA B | 01-07-1987 | 07-06-2007 | 21,500/- |
| 30 | RAVI KUMAR G | 10-06-1982 | 07-06-2007 | 21,500/- |
| 31 | SIVA PRASAD CHOWDARY C | 15-07-1986 | 07-06-2007 | 21,500/- |
| 32 | OBULESU P | 15-06-1972 | 07-06-2007 | 21,500/- |
| 33 | DEVENDRAPRASAD BOYAPATI | 01-04-1983 | 03-01-2008 | 21,500/- |
| 34 | AZUMUDDIN S | 17-03-1984 | 01-04-2018 | 21,500/- |
| 35 | PRASANTH ARA K | 15-06-1981 | 09-01-2019 | 21,500/- |

Further, I am to submit that the above Lab Technicians were appointed on Outsourcing basis vide G.O.Ms.No.58 Fin & Plg. (FW.SMPC) Deptt. Dated 28-03-2001. G.O.Ms.No.526, Finance (SMPC) Department Dated.28-09-2001. and G.O.Ms.No.487 (SPMC) dt.06/12/2008, and they are drawing remuneration for Rs.21, 500/-. Some of the Lab Technicians were newly recruited on contract basis as per G.O.Ms.No.60, Dated: 10.06.2020, and they are drawing remuneration for Rs. 32,670/- P.M. in this institution and it is found that the remuneration amount is very less drawn the above Lab-Technicians other than recently newly recruited Lab-Technicians.

In view of the above circumstances, I request you to kindly issue necessary orders in the matter at an early date.

Enclosures :
The Representations along with documents.

Yours faithfully,
Sd/-Dr.S.Sreedevi.M.D.,
Principal (F.A.C)
Govt. Medical College
Ananthapuramu.

Attested//
Assistant Director (Admn)

Copy to President, Director of Medical Education (D.M.E.) Lab Technician's Welfare Assocoation Ananthapuramu.

**లోపభూయిష్ట నియామకాలు అని తెలిసినప్పటికీ డి ఎం ఈ కి పంపిన సిఫార్సు ఉత్తర్వు**

**ఇదే సమయంలో ఈ కాలేజీకి అప్పట్లో పనిచేసిన ప్రస్తుత ఏ. డీ సాయి గ్రేస్ తన తప్పులు ఎక్కడ బయటకు వస్తుందో అని భయపడి వెంటనే ఈ వసూలు కు పాల్పడిన వారిపై చర్యలు నిమిత్తం ప్రిన్సిపాల్ విజయశ్రీ సహాయం తో తనతప్పును కప్పిబుచ్చి వసూలు చేసిన వారిని సస్పెండ్ చేయడం జరిగింది. అసలు సూత్రధారులను వదిలేసి పాత్రధారులను మాత్రమే సస్పెండ్ చేశారని పలువురు అభిప్రాయపడ్డారు. ఏదీ ఏమైనా అసలు అక్రమ వసూలు కు కారణం అక్రమ ఉద్యోగులను రక్షించేందుకు అని రుజువైంది. రాష్ట్ర ప్రభుత్వం కళాశాల అధికారులపై చర్యలు తీసుకుంటారా ? అక్రమ ఉద్యోగులను తొలగిస్తారా ? వేచి చూడాలి.దీని వెనుక ఉన్న అధికారుల అక్రమాలు తదుపరి కథనం లో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

# రోడ్డంతా గుంతల మయం

## ప్రజలకు చుక్కలు చూపుతున్న గ్రామీణ రహదారులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గ్రామీణ రహదారులు పల్లెలకు పట్టు కొమ్మలు అంటూ ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ఈ క్రమంలోనే నల్లమాడ మండలంలోని నల్లమాడ నుంచి పుట్టపర్తి కి వెళ్లే ప్రధాన రహదారినుంచి సుమారు 7కిలోమీటర్లు తారు రోడ్డును 1999లో నిర్మాణం చేపట్టడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టక పోవడం రోడ్డంత గుంతలమయం..మలుపులతో కూడుకొని ఉంది. ఈ గుంతలు పడిన రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనచోదకులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ద్విచక్రవాహన దారలైతే బెంబేలెత్తి పోతున్నారు. అనేకసార్లు ఈ గుంతల రహదారిలో ద్విచక్ర వాహనాలు బోల్తాపడి, కాళ్లు, చేతులు విరిగిన సంఘటనలు కూడా కోకోలలుగానే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం గుంతలు లేని ప్రధాన రహదారులు చేస్తామని ప్రకటించారే కానీ.. మారుమూల గ్రామాలకు రోడ్ల గుంతల పడిన గుర్తించి వీటిని బాగుచేస్తే ఆయా గ్రామాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు జీవనాధా రమైన వివిధ రకాల వృత్తుల పనులు చేసుకునే వారికి ఎంతగానో అణువుగా ఉండేందుకు అవకాశం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆశాభావంతో ఉన్నారు. నల్లమాడ బీసీ హాస్టల్ నుంచి పెద్దకోట్లపల్లి, సోమ గుట్టపల్లి, కొండ్రువారిపల్లి, కుటాలపల్లి, కుటాలపల్లి తండా గ్రామాల వరకు ఈ తారురోడ్డు నిర్మాణం ఉంది. 26 సంవత్సరాలైనా ఈ రోడ్డుకు చేపట్టకపోవడం పాలకులు,



అధికారుల వైఫల్యమేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనేకమార్లు ప్రజా ప్రతినిధులకు గుంతల మయంగా మారిన ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించిన ప్రయోజనం కరువైంది. అంతే కాకుండా ఈ గ్రామాల ప్రజలు ఉదయం పుట్టపర్తి కదిరి తదితర ప్రాంతాలకు బ్రతుకుతెరువు కోసం కూలిపనులు, పాలవ్యాపారం నిర్వహించుకోవడానికి తరలివెళ్లడం జరుగుతోంది. ఈ గుంతల మయంగామారిన తారురోడ్డు నిర్మాణం పూర్తయితే ఇలాంటి వారికి ఎంతో ప్రయోజ నకరంగాకరంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేసి ప్రజల కోరికను పరిష్కరించే ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు సూర్య,చంద్ర ప్రభ వాహనంపై శ్రీవారు



**కదిరి, మేజర్ న్యూస్:** లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి (నేడు) సూర్య చంద్ర ప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. శుక్రవారం ఉదయం తిరువీధుల్లో మంటపోత్స వం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారి సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై మాడవీధుల్లో శ్రీవారు విహారించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా అంబే శ్రీరామమూర్తి, సుగుణమ్మ, కీర్తన, లక్ష్మీనారాయణ, దేదీప్య వ్యవహరించనున్నారు.

# ఆర్.ఓ వాటర్ ప్లాంట్ వితరణ

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు గురువారం రూ. 3వేలు విలువగల ఆర్.ఓ ప్లాంట్ ను సింగిల్ విండో అధ్యక్షుడు పాలెం రామాంజనేయులు రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పాలెం రామాంజనేయులు రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణం నందు ప్రహరీ గోడ నిర్మిస్తున్న సందర్భంగా విద్యార్థులు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న గమనించడం జరిగిందని, ఈ సందర్భంగా విద్యార్థులకు తాగు నీటి సమస్యలను తీర్చాలని ఉద్దేశంతో ఆర్వో ప్లాంట్ ను పాఠశాల నందు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, సోమయాలపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ కు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ,బూత్ కన్వీనర్ నరసింహులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం భారత సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ కె.వి. విశ్వనాథన్ ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కి కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. సత్య సాయి జిల్లాలోని పలు అభివృద్ధి పనులు, పరిశీలనాంశాల గురించి వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం తరపున ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



# నేరమార్గం వీడి.. పరివర్తనతో మెలగాలి..

### – ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** రౌడీషీటర్లు నేరమార్గాన్ని వీడి పరివర్తనతో వెలగాలని ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి సూచించారు. తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ మళ్లీ నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవ న్నారు.సన్మార్గంలో పయనించాలని అన్నారు. నేర ప్రవృత్తిని విడిచిపెట్టి కుటుంబ అభి వృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రైన్ ఐపీఎస్ కే. అశ్విని మణిదీప్, సీఐ ఆరోహణరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్ల సొమ్ము దుర్వినియోగం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల సొమ్మును సొంత అవసరాలకు వినియోగిస్తున్న సొమ్మును మండల ఉన్నత అధికారులు ఆరాతీశారు. మరణించిన వారి సొమ్ము ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా సొంత అవసరాలకు వాడు కున్నట్లు అధికారులు నిగ్గుతేల్చారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాలకు వలసలు వెళ్లిన వారి సొమ్ము కూడా అక్కడక్కడ సొంత అవసరాలకు నిధులు మళ్లించినట్లు వారి నివేదికలో తేలింది. వెంటనే ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తెలుపు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసా రథి, ఈఓఆర్ డి మాధవరెడ్డి, కార్యాలయ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి విశ్వనాథన్

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి ఆలయాన్ని సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కె వి విశ్వనాథన్ కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు శ్రీనివాసులు , లక్ష్మీ నరసింహ శర్మ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు , ఆలయ గైడ్ విరూపన్న ఆలయ విశిష్టతను తెలియజేశారు , వేలాడే స్తంభం, విరూపణ రక్తచాయలు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతంగా ఆయన కళ్యాణమండపం, తదితర వాటిని చూసి వారు తన్మయత్వం చెందారు , ఆలయంలోని వీరభద్ర స్వామి, దుర్గాదేవికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు, ఆలయ మర్యాదలతో వారిని ఈవో నరసింహమూర్తి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పెనుగొండ సివిల్ జడ్జ్ రాకేష్, స్థానిక ఎస్సై నరేంద్ర పాల్గొన్నారు.





# ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసిన అధికారులు

**నంనులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రాన్ని గురువారం మండల వైద్యా ధికారి, ఎస్సై కృష్ణమూర్తి సీజ్ చేశారు. ప్రభుత్వాలు నిబంధనలకు విరు ద్ధంగా సూది మందులు వాడడం వల్ల ఒక మహిళ బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేస్తున్నట్లు వైద్యఅధికారి ఆనందవర్ధన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రథమ చికిత్సకేంద్రాన్ని నడుపువారు డి ఎం హెచ్ ఓ నుండి అనుమతి పొందిన వారే అర్హులని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐ కృష్ణ మూర్తి ఆర్ ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ప్రథమ చికిత్స కేంద్రం సీజ్ తోనే సరి పెడతారాలి మహిళకు న్యాయం చేయరా ? మండల కేంద్రానికి చెందిన శాంతమ్మ అనే మహిళకు ఆర్ఎంపి వైద్యుడు వేసిన సూది మందు కారణంగా మహిళకు కాలు తీసివేయాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందుతున్న ఆ మహిళకు న్యాయం జరగదా..? చికిత్సలకు వారి కుటుంబ సభ్యులు తీవ్ర అవస్థలు పడుతున్నారని.. ఆ మహిళకు న్యాయం చేయరా? అంటూ మండల కేంద్ర వాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం చికిత్సల కోసమైనా మహిళకు సాయం చేసేలా వెసులుబాటు అధికారులు చర్యలు తీసుకోవాలని, మండల ప్రజలు కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఆస్పత్రితో సరిపెట్టకుండా సదరు మహిళలకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## ఇంటి పన్నుల వసూలు బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే

### మార్చి దాటితే ఫైన్‌తో పాటు చెల్లించాలి ..



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** గ్రామాల్లో ఇంటి పన్నులను కట్టించుకునే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే అని డిపిఓ సమత పేర్కొన్నారు , ఆమె గురువారం నాడు లేపాక్షిలో పర్యటించారు , మండల కేంద్రమైన లేపాక్షి లోని ఎంపీడీవో కార్యాలయంలో ఆమె పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు, ముఖ్యంగా ఇంటి పన్నును ప్రతి ఒక్కరూ కట్టాలని, అదేవిధంగా ఇంటి పన్నుల్లో ఇచ్చిన డోర్ నెంబర్ ను సరి చూసుకొని , ఇంటి పన్నును చెల్లించాలని తెలిపారు, మార్చి నెల దాటితే ఆన్లైన్ ద్వారా ఫైన్ వస్తుందని ఆమె తెలిపారు, మండలంలో మైదుగోళం గ్రామంలో ప్రజలు 100% పూర్తి ఇంటి పనులు చెల్లించారన్నారు, కల్లూరు, కొండూరు గ్రామాల్లో 95% ఇంటి పన్నులు ప్రజలు చెల్లించారని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు , డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## శ్రీరంగరాజుపల్లిలో ఘనంగా తాతయ్య స్వామి ఉరుసు వేడుకలు



**పరిగి మేజర్ న్యూస్ :-** పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి గ్రామంలో శ్రీ హజరత్ సయ్యదిన షేక్ బుడెన్ షా వలీలు శ్రీ తాతయ్య స్వామి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించే ఉరుసు వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. కర్ణాటక రాష్ట్రం నుండి తన ప్రవచనాలతో ప్రజల్లో దైవభక్తిని నింపుతూ అనేక గ్రామాలు సందర్శించిన తాతయ్య స్వామి, తన చెల్లెలు సైదాబీ భర్త హుసేన్ సాబ్‌ను వెంట తీసుకుని తన తల్లి పుట్టినిల్లు అయిన శ్రీరంగరాజుపల్లికి చేరుకున్నారు.చిన్ననాటి నుంచే తాతయ్య స్వామి ఎంతో విశిష్ట స్వభావం కలిగి ఉండేవారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. సాధారణంగా ఎవరితోనూ ఎక్కువగా కలిసేవారు కాకపోయినా, భక్తి మార్గంలో నడుస్తూ కులమతాలకు అతీతంగా తన వద్దకు వచ్చిన భక్తులకు సేవలు అందించేవారు. 1965 సంవత్సరంలో తాతయ్య స్వామి శ్రీరంగరాజుపల్లిలోనే సమాధి చెందారు. ఆ తరువాత 1968 సంవత్సరం నుండి ఆయన జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం ఉరుసు వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలను తాతయ్య స్వామి చెల్లెలు సైదాబీ వంశీకులు ఎస్బి బాబుసబ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉరుసు సందర్భంగా దర్గా గంధోత్సవం, అమావాస్య మరియు పౌర్ణమి రోజుల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తోంది.2026 సంవత్సరం మార్చి 3తేదీ నుండి 5తేదీ వరకు ఉరుసు సందర్భంగా గంధోత్సవం, కావలి ఆర్కెస్ట్రా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ తాతయ్య స్వామి డెవలప్మెంట్ ట్రస్ట్ మరియు శ్రీరంగరాజుపల్లి గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో దర్గా అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయి.మూడు రోజుల పాటు జరిగే ఈ ఉరుసు వేడుకల్లో దాదాపు 40 వేల మంది వరకు భక్తులు తాతయ్య స్వామి దర్శనం చేసుకుంటారని నిర్వాహకులు తెలిపారు. కులమతాలకు అతీతంగా భక్తులు భారీగా పాల్గొనడం ఈ ఉరుసు వేడుకల ప్రత్యేకతగా నిలుస్తోంది.

## పాంచజన్య పాఠశాలలో వార్షిక క్రీడా సంబరాలు



**హిందూపురం మేజర్ న్యూస్ :-** స్థానిక పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల ఉత్సాహాల మధ్య వార్షిక క్రీడా సంబరాలు ప్రారంభమయ్యాయి. పాఠశాల అధ్యక్షులు శ్రీ పి.ఎస్. శ్రీనివాసులు, కరస్పాండెంట్ శ్రీ డి.ఎస్.నందకుమార్, క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల కరతాళ ధ్వనులు, పలు రంగుల పతాకాలతో క్రీడా కవాతు అద్భుతంగా సాగింది. పాఠశాల యాజమాన్యం వివిధ క్రీడల నమూనాలను ఆవిష్కరించింది. అధ్యక్షులు ప్రసంగిస్తూ, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక మేదస్సును పెంచుతాయని సూచించారు. ప్రతిరోజు అరగంట క్రీడల్లో పాల్గొన్నప్పుడే ఉల్లాసంగా ఉండగలరని తెలిపారు.పాఠశాల హెడ్‌మాస్టెస్ గాయత్రి, ఎ.ఓ. భాస్కర్, సూపరింటెండెంట్ విజయీంద్ర, ఎ.హెచ్.ఎం.లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, పీ.ఈ.టీలు ఇర్ఫాన్, దుర్గాప్రసాద్ మొదలైనవారు పాల్గొన్నారు.

## విబిజి రామ్ జీ ద్వారా 2.37 లక్షల పని దినాలు కల్పిస్తాం..




**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఏర్పాటైన విబిజి రామ్ జీ పథకం ద్వారా పుట్టపర్తి మండలంలో వచ్చే ఏడాది 2.37 లక్షల పని దినాలను కూలీలకు కల్పిస్తామని ఏపీఓ వరప్రసాద్ పేర్కొన్నారు. మన పల్లె –మన నీరు, నీటి సంరక్షణ పనులు లాంటివి ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మండల వ్యాప్తంగా చేపడతామని "సూర్య" ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 31 వరకు 150 రోజుల పని దినాలు ఉంటాయని, ఏప్రిల్ నుంచి ఏడాదిలో ఒక్కొక్కరికి 125 రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. దాదాపు 6 కోట్ల రూపాయల అంచనా తో 2.37 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడం జరుగుతుందని, విబిజి రామ్ జీ ద్వారా ఈ ఏడాది నాలుగు రకాల పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నీటి సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 1850 మంది కూలీలకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. విబిజి రామ్ జీ ద్వారా నీటి సంరక్షణ పనులు, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు, జీవనోపాధి మెరుగుదల, విపత్తుల నిర్వహణ లాంటి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. 2025 – 26 ఏడాదిలో మండలంలో 1.98 లక్షల పని దినాలు పూర్తి అయ్యాయని, ఏప్రిల్ నుంచి మరో 40 వేల పని దినాలు అధికంగా కల్పిస్తామన్నారు. నీటి సంరక్షణ పనులలో భాగంగా కాలువలలో పూడికతీత, సరిహద్దు కందకాలు ఏర్పాటు, ఫారం పాండ్లు, సీసీటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పండ్ల తోటల పెంపకం, సిమెంటు రహదారుల నిర్మాణం, అంగన్వాడి భవనాల నిర్మాణం, పాఠశాల పరిహరి గోడల లాంటిది నిర్మించడం జరుగుతుందన్నారు. గత 20 రోజుల క్రితం విబిజి రాంజీ ద్వారా మండల పరిధిలోని పెడబల్లి గ్రామ సమీపంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర లతో పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, ఏపీవో రమేష్ బాబు లతో కూడిన బృందం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.

## 15న హిందూపురంలో భారీ స్థాయిలో జాబ్ మేళా

- 100 కి పైగా బహుళ జాతీయ కంపెనీలు హాజరవుతున్న వైనం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం
- సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు






**హిందూపురం మేజర్ న్యూస్:-** ప్రముఖ సినీ హీరో ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 15 న హిందూపురం లో భారీ స్థాయి లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంపసాద్ పేర్కొన్నారు. జాబ్ మేళా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ సహకారంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీఐఈఎల్ సహకారంతో 100 కు పైగా బహుళ జాతీయ కంపెనీలు హాజరవుతున్నాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా హిందూపురంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే కార్యాలయ సమన్వయ కర్త వీరన్న తో కలిసి కలెక్టర్ శ్యాంపసాద్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీఐఈఎల్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ వారి సహకారం తో మార్చి 15 వ తేదీన ఆదివారం ఉదయం 9–00 గంటలకు హిందూపురం లోని సప్తగిరి డిగ్రీ కళాశాలలో దాదాపు 100 కి పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళా లో 100 కి పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా శ్రీ సత్య సాయి జిల్లా తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఏం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 15 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246, 9676706976, 9398643930 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంస్థ హరి కృష్ణ, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, పిఏ బాలాజీ, తహసిల్దార్ వెంకటేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, టిడిపి నాయకులు దుర్గా నాని, అమీన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమల పై చర్యలు చేపట్టండి

– కార్మిక సంఘం నాయకులు, గ్రామ ప్రజలు డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్: -** రూరల్ మండల పరిధిలోని తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు ,గోళాపురం గ్రామ ప్రజలు కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు చేపట్టాలని గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు రవికుమార్, గ్రామ పెద్దలు తిప్పేరుద్రయ్య మాట్లాడుతూ ఈ చుట్టుపక్కల గ్రామాల్లో జల కాలుష్యం , వాయు కాలుష్యం అత్యధికంగా పెరిగిపోయిందని ప్రధానంగా గొల్లపురం పారిశ్రామిక వాడ లో దాదాపు 14 స్టీలు పరిశ్రమలు ఎత్తైన ప్రదేశంలో ఉన్నాయని వీటి నుండి రాత్రి పగలు వెదజల్లే దట్టమైన పొగలు లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామం లోకి రావడం వల్ల పంట పొలాల్లో పంటలు పండడం లేదని అంతేకాకుండా గ్రామంలో వృద్ధులు చిన్నపిల్లలు ఈ కాలుష్యమైన గాలిని పీల్చి శ్వాస కోస వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని పరిశ్రమలు పెట్టే సమయంలో ప్రజాభిప్రాయ సేకరణలో కాలుష్య నియంత్రణ వారి నియమ నిబంధనలు పాటిస్తామని చెప్పేటువంటి ఈ యాజమాన్యాలు ఆ నియమ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే హిందూపురం లోని జాగృతి సంస్థ కు చెందినటువంటి సవేరా రెహ్మాన్ అను న్యాయవాది కోర్టులో ప్రజా వ్యాజ్యం వేయడం వలన ఈరోజు కాలుష్య నియంత్రణ అధికారులు రావడం జరిగింది. వాయు కాలుష్యాన్ని గుర్తించేటువంటి పరికరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చంద్ర, రవి, శ్రీకాంత్, రామకృష్ణ, మంజునాథ్, రామాంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించాలి..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రాథమిక దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ పరిధిలోని శ్రీ సత్యసాయి పాలీయేటివ్ కేర్, క్యాన్సర్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాన్సర్ చివరి దశలో ఉన్న రోగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఈ కేంద్రం అందిస్తున్న ఉచిత సేవలు అభినందనీయమన్నారు. జిల్లాలో క్యాన్సర్ పట్ల అవగాహన పెంచాలని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని. ఇలాంటి సేవా సంస్థలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రి ప్రాంగణంలోని మెడికల్ ఎక్విప్మెంట్, పాలేటివ్ కేర్ విభాగాల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు.



# కారు. ద్విచక్ర వాహనం ఢీ.. ఉపాధ్యాయుడికి గాయాలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్ వద్ద గురువారం కారు, ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో అమడగూరు మండలంజేకేపల్లి గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకటరాముడు గాయపడ్డాడు. ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయుడిని చికిత్సల నిమిత్తం ఓడిసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆపై మెరుగైన 108లో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## శివ కేశవుల విగ్రహావిష్కరణ కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్నమిట్టవద్ద శ్రీ చిన్నమిట్ట శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం నందు ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి శివకేశవులు విగ్రహం గురువారం ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల మల్లి కార్జున, మహేష్ కుటుంబ సభ్యులతో కలిసి మహాగణపతి ప్రతిష్ట కార్యక్రమం అనంతరం శివ కేశవుల విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. భక్తు లకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెవి విశ్వనాథన్‌ను ఘనంగా సత్కరించిన న్యాయవాదులు

**హిందూపురం మేజర్ న్యూస్:** గురువారం హిందూపురం కు వచ్చిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె వి విశ్వనాథన్ ను స్థానిక న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ విశ్వనాథన్ న్యాయవాదులతో మాట్లాడుతూ, హిందూపురం కోర్టుల్లో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ హిందూపురం కోర్టుల్లో గత కరోనా కాలం తర్వాత జడ్జిల అపాయింట్ అవుతున్నప్పటికీ వారు తప్పనిసరి ట్రైనింగ్ కు వెళ్లిపోతున్నారు. దీంతో ఏడిఎం, పిడిఎం, జూనియర్ సివిల్ జడ్జిల కోర్టులు సరిగ్గా పనిచేయక పోవడం తో పేదలు, బడుగు బలహీన వర్గాల కక్షిదారులు, ఇతరులు, న్యాయవాదులు చాలా ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. హిందూపురం కోర్టులో సుమారు 8,000 కేసులు వృథా పడి ఉన్నాయని, స్వల్ప న్యాయం జరగడం లేదని తెలిపారు. ఈ ఆవేదన విన్న జస్టిస్ విశ్వనాథన్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు తెలిపి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జస్టిస్ హిందూపురం చుట్టూ పక్కల ఉన్న పుణ్యక్షేత్రాలు, వాటి ప్రాముఖ్యతల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆంధ్ర సరిహద్దుల్లో కర్ణాటక ప్రాంతం లోని విధురాసత్రం అశ్వత్థనారాయణస్వామి ఆలయం, పావగడ శనీశ్వరస్వామి ఆలయాలకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వన్నూరప్ప, న్యాయవాదులు సత్యనారాయణ, ఇందాద్, శివశంకర్, రామిరెడ్డి, సుదర్శన్, కృష్ణమూర్తి, రవిచంద్ర, సుధాకర్, అజేయ్, చంద్రశేఖర్, మహిళా న్యాయవాదులు రసూల్ బి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఐసిడిఎస్ అంగన్వాడి మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి మాట్లా డుతూ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు మీరు ముఖ్యంగా మైనర్ బాలికలకు వివాహాలుచేయడం నేరమని, అలా వివాహాలు చేస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయ న్నారు. 18 ఏళ్లక లోబడిన పిల్లలకు చదువుకునే ఆలోచనలతో తప్ప సంసార బాధ్యతలు తెలియవు, తల్లిదండ్రులు మైనర్ బాలికలను దృష్టిలో ఉంచుకొని వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం పెద్ద చదువులు చదివించాలనీ హాస్టల్స్, కాలేజీలు మరెన్నోఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్య కర్తలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.




## 50 ఏళ్ల కల సాకారం... బూలేనాయక్ తండాలో సిసి రోడ్డు నిర్మాణం

### ఎమ్మెల్యే కందికుంటకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**తనకల్లు, మేజర్ న్యూస్:** దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న బూలే నాయక్ తండా గ్రామస్తుల సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చొరవతో రూ.48 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టగా గ్రామ ప్రజల్లో సంతోషం వెల్లువిరిసింది. 50 సంవత్సరాలుగా రహదారి లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తెలి పారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను అర్థం చేసుకుని తక్షణమే స్పందించడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చొరవతో గ్రామ అభివృద్ధికి మరిన్ని పనులు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు, మండల టిడిపి నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమర్ నాథ్, ప్రియాంక, రాజు కుమార్ నాయక్, నాగరాజు, జల్ల రవి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసుల ఫ్లాష్ మాబ్!!

### మహిళా భద్రతపై అవగాహన, విద్యార్థుల్లో చైతన్యం కల్పించిన పోలీస్ శాఖ!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల పరంపరలో భాగంగా ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా భద్రతపై ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినులు కలిసి మహిళా భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం వంటి అంశాలపై సందేశాత్మకంగా ఫ్లాష్ మాబ్ ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ద్వారా మహిళలు తమ హక్కులను తెలుసుకుని, ఎలాంటి అన్యాయం జరిగినా ధైర్యంగా ఎదుర్కొని చట్టపరమైన సహాయం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు భయపడకుండా ముందుకు రావాలని, తమపై ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ పలు చర్యలు చేపడుతున్నదని, డయల్ 100, శక్తి టీమ్స్ వంటి సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు హేమంత్ కుమార్, వెంకటేశ్వర్లు, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల నిర్వాహకులు అనంత రాముడు, ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయి పంచా యతి చెరువువాండ్లపల్లికి చెందిన నాగార్జున రెడ్డి (48) అనే వ్యక్తి విద్యుత్ ఘాతం తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు... చెరువువాండ్లపల్లికి చెందిన నాగార్జున రెడ్డి బుధవారం అర్ధరాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన రైతుకు శ్రీనివాసులుకు చెందిన పొలం సమీపంలో కుందేలు వేటకు వెళ్ళాడు. అయితే శ్రీనివాసులు పొలం వద్ద నేల మీద విద్యు త్ సరఫరా అయ్యే వైరను గమనించకుండా కాలుతో తొక్కడంతో ఒక్కసారిగా నాగార్జున రెడ్డి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారని. నాగార్జున రెడ్డి ఎంతసేపటికి ఇంటికి రాకపోవడం తో అనుమానం వచ్చి పోలం వద్దకు వెళ్లి చూడగా నాగార్జున రెడ్డి మృతి చెందాడని. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మక్బూల్ బాషా తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ప్రేమ వ్యవహారం విషాదం..

**తల్లి కూతురు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం.**
**పురుగుల మందు తాగిన కూతురు మృతి!!**
**అరవిందనగర్ పార్కులో ఘోరం..**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. ప్రేమ వ్యవహారం నేపథ్యంలో జరిగిన కుటుంబాల చర్చల మధ్య యువతి పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం... మైలవరం గ్రామానికి చెందిన జయలక్ష్మి (40), ఆమె కుమార్తె హారతి (21) బుధవారం మధ్యాహ్నం అరవింద్ నగర్ పార్క్ వద్ద పురుగుల మందు సేవించారు. హారతి నాలుగు సంవత్సరాలుగా అనంతపురంలోని టీవీ టవర్ ప్రాంతానికి చెందిన బోయగడ్డ వసంత కుమార్ ఏ సంతోష్ (22) అనే యువకుడిని ప్రేమిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వసంత కుమార్ ఇప్పటికే 2024లో మరో యువతిని వివాహం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో హారతి తల్లిదండ్రులు తమ కుమార్తెకు మరో యువకుడితో వివాహం చేయాలని భావించారు. ఈ విషయమై రెండు కుటుంబాల మధ్య మాట్లాడుకోవడానికి అరవింద్ నగర్ పార్క్ వద్ద సమావేశమయ్యారు. ఈ సమయంలో జరిగిన చర్చల మధ్య మనస్తాపానికి గురైన జయలక్ష్మి పురుగుల మందు తాగేందుకు ప్రయత్నించగా, వెంటనే ఆమె కుమార్తె హారతి కూడా అదే పురుగుల మందు సేవించింది. తక్షణమే స్థానికులు వారిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హారతి మృతి చెందినట్లు సమాచారం. జయలక్ష్మి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. ఈ ఘటన నగరంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది.

**పెళ్లయి 20 రోజులు..**

# బస్టాండ్‌లో భర్తను వదిలి వెళ్లిపోయిన భార్య!!

**పీరియడ్స్ ప్యాడ్స్ తీసుకురమ్మని పంపి అదృశ్యం!!**
**మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** కర్ణాటకకు చెందిన యువకుడికి అనంతపురం జిల్లా కుందుర్పి కి చెందిన యువతితో ఇటీవల వివాహం జరిగినా, పెళ్లి తర్వాత 20 రోజులు గడిచినా దాంపత్య జీవితం ప్రారంభం కాకపోవడం, అనంతరం బస్టాండ్ వద్ద భర్తను వదిలి భార్య వెళ్లిపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే, కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువకుడికి కుందుర్పుకు చెందిన యువతితో గత నెల పెద్దలు కుదిర్చిన వివాహం జరిగింది. అయితే పెళ్లి జరిగినప్పటి నుంచి భార్య భర్తను దూరంగా ఉంచుతూ, తనకు కొంత సమయం కావాలని చెబుతూ వస్తున్నట్లు తెలుస్తోంది. పెళ్లయి దాదాపు 20 రోజులు గడిచినా ఇద్దరి మధ్య వైవాహిక జీవితం ప్రారంభం కాలేదని సమాచారం. ఈ విషయంపై ఎవరితోనూ చెప్పుకోకుండా భర్త లోలోపలే ఆందోళన చెందుతున్నాడు. ఇదే సమయంలో నిన్న తనకు ఆరోగ్య సమస్య ఉందని చెప్పి ఆసుపత్రికి వెళ్లాలని భార్య కోరడంతో ఇద్దరూ కుందుర్పు నుంచి అనంతపురం బస్టాండ్‌కు వచ్చారు. బస్టాండ్‌కు వచ్చిన తర్వాత తనకు పీరియడ్స్ వస్తున్నాయని, పీరియడ్స్ ప్యాడ్స్ కావాలని భర్తను పంపించింది. భార్య కోసం అవసరమైన వస్తువులు తీసుకురావడానికి భర్త వెళ్లి తిరిగి వచ్చేసరికి ఆమె అక్కడ కనిపించలేదు. దీంతో భర్త ఆందోళనకు గురై తన భార్య కనిపించడం లేదని మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసిన పోలీసులు యువతి ఎక్కడికి వెళ్లిందనే అంశంపై విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



**తాడిపత్రి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో**

# మహిళా దినోత్సవ వేడుకలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి మార్చి 8 జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 2 నుండి 20 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తాడిపత్రి సిడిపిఓ సాజిద బేగం తెలిపారు. తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక వైద్య శిబిరంలో సిడిపిఓ ఎస్. సాజిదా బేగం అధ్యక్షతన గురువారం అంశం పిసిపిఎన్డిటి చట్టం, కిశోరుల లైంగిక ,ప్రజనన ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడమైనది. అదేవిధంగా ఫోక్సో చట్టం, బాల్య వివాహం చేసుకోవడం వల్ల బాలురకు మరియు బాలికలకు కలిగే అనర్థాల గురించి కూడా కరపత్రాల ద్వారా మహిళలకు, కిశోరిలకు, తల్లిదండ్రులు కు అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఉమాదేవి, రామలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ కీర్తి, యశశ్విని, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, మహిళలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వంలో**

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**– ప్రజా ఆరోగ్య పరిరక్షణలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ముందుంటున్నారు: హరీష్ బాబు**





**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో ఉన్న ఇంద్రన్ నేషనల్ హమాలీ యూనియన్ కార్యాలయాన్ని గురువారం మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సందర్శించి, అక్కడి హమాలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హమాలీలు తమ కార్యాలయానికి ఆనుకుని ఉన్న డ్రైనేజ్ కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తూ, పరిసర ప్రాంతాల్లో అస్వచ్ఛత నెలకొని ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి ఉందని హరీష్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను విన్న వెంటనే స్పందించిన హరీష్ బాబు మున్సిపల్ అధికారులతో తక్షణమే మాట్లాడి, హమాలీల ఆఫీస్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సూచించారు. ఆయన సూచనల మేరకు మున్సిపల్ సిబ్బంది సంఘటితంగా రంగంలోకి దిగి డ్రైనేజ్ కాలువలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి, పరిసర ప్రాంతాన్ని శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులకు స్పష్టం చేశారు. పట్టణంలో ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఉన్నా వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


**కేజీబీవీలో ప్రవేశాల కోసం**

# దరఖాస్తులు స్వీకరణ.. యస్ ఓ సౌమ్యలత



**రామగిరి మేజర్ న్యూస్:** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాల కోసం ఈనెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎస్ఓ సౌమ్య లత పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆరో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 13న విడుదల చేసి 13 నుంచి 17 వరకు విద్యాలయాల్లో విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తామని యస్ఓ సౌమ్యలత పేర్కొన్నారు

# నసనకోట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకున్న విజయ కుమారి..

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని నసనకోట గ్రామంలో బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం నిర్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా విజయ కుమారి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న విజయ కుమారి పేరూరు గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేసేవారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయోభివృద్ధి కోసం బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. అలాగే పదవ తరగతిలో మంచి ఫలితాలను తీసుకురావడం కోసం కృషి చేస్తానని విలేకరుల సమావేశంలో తెలిపారు. విజయ కుమారికి ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

**అంజన్న సేవలో ట్రైనీ**

# ఐపీఎస్ అధికారి అశ్విని మన దీప్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అనంతపురం జిల్లా ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అశ్విన్ మణదీప్ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు... ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ విశిష్టతను, అశ్విని మణిదీప్ కు వివరించారు... సీఐ కే. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుమ్మనూరు ఈశ్వర్

## అలాగే టిడిపి సీనియర్ నాయకులను పరామర్శించారు

**పామిడి మేజర్ న్యూస్:** పామిడి మండలం లో పాళ్యం గ్రామానికి చెందిన కోనాపురం వెంకటేశ్వర్లు గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి కుమారుడు వివాహ వేడుకకు పామిడి పట్టణం రహమత్ ఫంక్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ అనంతరం .టిడిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



పామిడి మండలం జి.కొట్టాల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మల్లేశ్వర్ రెడ్డి ఇటీవల కంటికి చికిత్స చేపించుకొని ఇంటి వద్దన ఉంటున్న విషయాన్ని తెలుసుకొని ఆయనఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మల్లేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో మునుపటిలాగే తిరిగి పార్టీకి సేవ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు... అలాగే పామిడి పట్టణం 5వ వార్డు ఇంచార్జ్ రాజన్న గారి కుమారుడు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆయనఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని మీ కోడలు కి ఏదయినా ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగం ఇప్పించే బాధ్యత నాదని రాజన్న గారికి హామీ ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో పామిడి మండలం మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# కాపునాడు మండల అధ్యక్షుడిగా కాపు రామాంజనేయులు నియామకం



**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర మండల కాపునాడు అధ్యక్షుడుగా కాపు రామాంజనేయులు ను నియమిస్తూ కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్, కాపునాడు రాయలసీమ అధ్యక్షుడు పూల పాండురంగ ప్రకటిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాపు రామాంజనేయులు మాట్లాడుతూ :- రానున్న ఎన్నికల్లో బలిజలు అత్యధిక సీట్లలో విజయం సాధించడానికి అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు . శ్రీకృష్ణదేవరాయల జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే విధంగా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోడానికి కాపునాడు సంఘం తరఫున అందరికి సహకారం అందించడానికి కృషి చేస్తామన్నారు. . రాజకీయంగా ఆర్థికంగా బలిజల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన బలిజ, పెద్దలకు,బాంధవులందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి నేతల అవినీతిపై ఆధారాలు చూపిస్తాం...విచారణకు సిద్ధమా..?



### పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా మారినా అధికారులు మొద్దునిద్ర వీడరా నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలో కూటమి నేతల అవినీతిపై తాము ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపించాలంటున్నారని తాము ఆధారాలు చూపిస్తాం పారదర్శకత విచారణకు సిద్ధమా అని నగర మేయర్ మహమ్మద్ వసీం సవాల్ విసిరారు.నగర పాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గురువారం మేయర్ మహమ్మద్ వసీం కార్పొరేటర్లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. గతం కంటే అదనంగా 36 ట్రాక్టర్ లు పెట్టినా ఇంటింటి చెత్త సేకరణ చేయకపోవడంతో ప్రజలు ఇళ్లలో చెత్తను కాలువల్లో వేస్తుండటంతో మురుగునీరు రోడ్ పైకి వస్తోందన్నారు.ఇటీవల శ్రీకాకుళంలో పారిశుద్ధ్య సమస్యతో ప్రజలు అనారోగ్యం పడిన సంఘటన మనం చూశామని అలాంటి ఘనత అనంతపురంలో పునరావృతం కాకూడదు అన్నదే మా ఆందోళన అన్నారు.పరిశుధ్యంపై తాము ఎన్నిమార్లు చెపుతున్నా అధికారులు కనీసం స్పందించడం లేదన్నారు.నగరంలో ప్రధాన రహదారులను కూడా శుభ్రం చేయడం లేదని,ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోయిన చెత్తను అంటిస్తుండటంతో ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మెస్త్రి స్థాయి నుండి కమిషనర్ స్థాయి వరకు అధికారులు సిబ్బంది కనీసం పరిశుధ్యం పై పర్యవేక్షణ కూడా చేయకుండా మొద్దునిద్ర పోతున్నారని ఆయన విమర్శించారు.అదే విధంగా ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ల లపై గుంతలు ఉండకూడదు అంటున్నారని నగరంలో మాత్రం 324 గుంతలను గుర్తించి రూ.60 లక్షలతో టెండర్లు పిలిచామని భూమిపూజ లు మాత్రం చేస్తూ పనులు చేపట్టడం లేదన్నారు.కూటమి నేతలు బయట ప్రాంత కాంట్రాక్టర్లను టెండర్ లలో పాల్గొననీయకుండా పనులు అన్ని మీకే కావాలంటున్నారని కానీ పనులు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.నగరంలోని 65 లక్షల తో శ్రీనగర్ పార్క్ లో మరమ్మతులకు రూ.65 లక్షలతో పనులు ప్రారంభిస్తే కీలక ప్రజాప్రతినిధి పిఏ ఫోన్ పనులు ఆపించారని అతనికి ఏమి హక్కు ఉందని పనులు ఆపిస్తారని ఆయన మండిపడ్డారు.అదే విధంగా టౌన్ ప్లానింగ్ అంటేనే అధికారులు రావడం లేదని,వచ్చిన వారిని ఇక్కడి సిబ్బంది బెదిరించి పంపిస్తున్నారని ఆయన విమర్శించారు.భవన నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉన్నా కూటమి నేతలను కలిస్తేనే పనులు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు.వీటిపై తాము ప్రశ్నిస్తే ఆధారాలు ఉంటే మాట్లాడాలి అంటున్నారని ఎన్ని ఆధారాలు కావాలన్నా చూపిస్తామన్నారు.శారదా నగర్ లో ఫంక్షన్ హాల్,టవర్ క్లాక్ వద్ద భారీ భవనం,రవి పెట్రోల్ బంక్ వద్ద షెడ్ తోపాటు అనేక నిర్మాణాలు అనుమతులు లేకుండానే చేపడుతున్నారని,వీటికి చెల్లించాల్సిన బెటర్ మెంట్ చార్జర్ లు ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయని ఆయన ప్రశ్నించారు.గతంలో వైసీపీ హయాంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడామని,నేడు వాటిని కూటమి నేతలు అక్రమిస్తున్నారన్నారు.శ్రీనగర్ కాలనీలోని ప్రభుత్వ స్థలం ఎవరి పేరిట రిజిస్టర్ అయ్యిందని అన్ని బయట పెడతామని ఆయన స్పష్టం చేశారు.కొందరు అధికారులు పరిధి దాటి వ్యవహరిస్తున్నారని అలాంటి అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఎప్పుడూ ఇదే ప్రభుత్వం అధికారంలో ఉండదని రాబోవు రోజుల్లో ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు. అదే విధంగా డంప్ యార్డ్ ను అక్టోబర్ 2 లోపు తరలించి అందమైన పార్క్ గా మారుస్తామని మాటలు చెప్పి మార్చినా నేటికీ ఆచరణలో కనబడకపోవడం లేదన్నారు.కేవలం మాటలు చెపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. సమావేశంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,మల్లెమీద నరసింహులు,రహంతుల్లా,అనిల్ కుమార్ రెడ్డి,శ్రీనివాసులు,ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ఉరుసు ఉత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని తలారి చెరువు గ్రామం సమీపంలోని హాజీవ లీ ఉరుసు ఉత్సవాలు మార్చి 5 నుండి 7 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను గురువారం ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, సీఐ శివ గంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబుతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. 100 మంది కానిస్టేబుళ్లు బందోబస్తులో పాల్గొంటున్నట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.



# ముస్లింలపై చంద్రబాబు కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారు

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు మొఘల్ సైపుల్ల బేగ్ ధ్వజం ... ఇఫ్తార్ విందుకు గత ఏడాది రూ. 1.50 కోటి అందించగా ఈ ఏడాది కోటి రూపాయలతో సరిదిద్దారు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమను ప్రదర్శిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మొఘల్ సైపుల్ల బేగ్ తీవ్ర ఆగ్రహాన్ని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఒకటిన్నర కోటి రూపాయలను అందించిన కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఒక కోటి రూపాయల తోనే సరిపెడుతున్నారని దీనిపై ముస్లింల పట్ల టిడిపి మరియు కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని మండిపడ్డారు. 2023 ఇఫ్తార్ విందు కోసం అప్పటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనంతపురం జిల్లాకు రూ. 5 లక్షలు కేటాయించగా సత్యసాయి జిల్లాకు రూ. 3 లక్షల రూపాయలతో ఉమ్మడి జిల్లాలకు 8 లక్షల రూపాయలను అందించిందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం గత ఏడాది కూటమి ప్రభుత్వం అనంతపురం జిల్లాకు 3.5 లక్షల కేటాయించగా సత్యసాయి జిల్లాకు కేవలం 3 లక్షల మాత్రమే అందించారని అన్నారు. ఇఫ్తార్ విందుకోసం ప్రతి ఏటా నిధులలో కోతలు విధించే కూటమి ప్రభుత్వ నేతలు రానున్న ఏడాదిలో 50 లక్షలకు కుదిస్తారా......... అంటూ ప్రశ్నించారు. ముస్లింలపై వారికి కేటాయించిన నిధులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వ నేతలకు లేదని మండిపడ్డారు. కేవలం ముస్లింలపై కపట ప్రేమను ప్రదర్శిస్తూ కాలం గడుపుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.



# స్మశానాల ఏర్పాటు కోసం పోరాటాలు చేస్తాం : సాకే హరి

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** చనిపోయిన వారిని పూడ్చడానికి శ్మాశానాలు లేకపోవడంతో పోరాటాలు చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. గురువారం కళ్యాణదుర్గం పట్టణంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్,పాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ప్రతి గ్రామంలోనూ శ్మాశాన వాటికలు ఏర్పాటు చేయాలని జీపు యాత్రను సాకే హరి ప్రారంభించారు. సమాజంలో అంటరానితనం,కులవ్యక్షత, దోపిడీ,పీడనలు దళిత,గిరిజనులను వెంటాడుతుంటే చస్తే పూడ్చుడానికి శ్మాశానాలు లేకపోవడంతో చాల ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో శవాలను ఇళ్ల ముందు ఉంచుకొని బాధపడిన సందర్భాలు అనేకమన్నారు. శ్మాశాన వాటికల సమస్యలు పరిష్కరించాలని ఎన్నోదపాలుగా అధికారులు నాయకులు దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోవడం బాధాకరమన్నారు. శవాలను ప్రభుత్వ కార్యాలయాల ముందు ఉంచుకొని ఆందోళన చేసినప్పట్టికి స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్మాశాన వాటికల సాధన జీపు యాత్ర కొనసాగుతోందని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంగా కలసి వచ్చి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు, ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్షులు చెలిమప్ప,మల్లి పల్లి మధు,కంబుదూరు మండల అధ్యక్షులు కూరాకుల పల్లి గోపాల్,వంటా రెడ్డి పల్లి నాగరాజు,సిర్పి గంగప్ప,కుందుర్పి జాకీ, మారుతి ప్రసాద్, యాటకాలు తిప్పేస్వామి,ఎర్రబోరేపల్లి నరసింహులు,హరి బాబు, నాగేంద్ర,నరసింహులు,సతీష,డ్రైవర్ సురేష్,శ్రీరాములు,రామాంజనేయులు,ప్రభాకర్ దితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని శ్రీ 7 కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై కా పా సమన్వయకర్త తలారి రంగయ్య హాజరయ్యారు. ఎంపీడీఓ దాస్ ఆహ్వానం మేరకు రేఖ,గౌతమ్ ల వివాహ మహోత్సవానికి విచ్చేసిన ఆయన, నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు ఎంపీపీలు జడ్పిటిసిలు వైసీపీ సీనియర్ నాయకులు వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# నూతన ఎంపీడీవోను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

## ఉపాధి హామీ పథకం పక్కాగా అమలు చేయాలని వినతి

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా నూతన బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ ని ధర్మవరం రూరల్ ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారశీ మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ , మండలంలో ఉపాధి హామీ పథకాన్ని ఉపాధి నియమాల ప్రకారం కచ్చితంగా అమలు చేస్తామని తెలియజేశారు. ప్రతి కూలీకి పని కల్పించడంతో పాటు, పథకం లక్ష్యాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎంపీడీవోకు వివరించారు. దీనిపై ఎంపీడీవో స్పందిస్తూ.. క్షేత్రస్థాయిలో పనులు పారదర్శకంగా జరగాలని, నిబంధనల అతిక్రమణకు తావులేకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు రాము మల్లేనిపల్లి చంద్ర, అమర రవి,పురుషోత్తం,పవన్ కుమార్,చిరంజీవి,అశోక్ ,రాజా.నాయక్,రవి, సదా శివ తదితరులు పాల్గొన్నారు



# ఉన్నం హనుమంతరాయ చౌదరిని పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ వై కా పా సమన్వయకర్త తలారి రంగయ్య పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న హనుమంతరాయ చౌదరి ప్రస్తుతం అనంతపురం నగరంలోని సవేరా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య ఆసుపత్రికి చేరుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో ప్రజా సేవలోకి రావాలని రంగయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం...

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని జాజర కల్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి గురువారం గ్రామస్తులు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా గ్రామస్తులు సన్మానించారు. జాజర కల్ గ్రామంలో కొత్త పెళ్లి జంటకు తాళి పెళ్లి వస్త్రాలు ఇచ్చి ఎంతో మందిని ఆశీర్వదించారు గ్రామంలో ప్రభుత్వం నిధులతో మరియు సొంత ఖర్చుతో అండర్ డ్రైనేజ్ తాగునీటి సరఫరా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి సన్మానం చేశారు. హిర్దేహాల్ గ్రామంలో అండర్ డ్రైనేజ్ తాగినీటి సరఫరా గ్రామంలో ఎవరికైనా ఇబ్బంది కలిగితే వారికి సొంత డబ్బులతో సహాయం అందించే వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పూజారి రామన్న వెంకటేష్ రెడ్డి శివరామ తదితరులు పాల్గొన్నారు...



# ముందస్తు అడ్మిషన్లు చేస్తాం మమ్మల్ని ఆపేదెవరు..?

## శస్త్ర జూనియర్ కళాశాల యాజమాన్యం తీరు

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శస్త్ర జూనియర్ కళాశాల దగ్గర గురువారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వి.వినోద్ మాట్లాడుతూ.. గుంతకల్ పట్టణంలోని శాస్త్ర జూనియర్ కళాశాల మేనేజ్మెంట్ 2026-27 అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే గడపగడపకి తిరుగుతూ అడ్మిషన్లు సేకరిస్తున్నరని తెలిపారు. అడ్మిషన్లు సేకరిస్తున్న మేనేజ్మెంట్ ను వెళ్ళి అడిగితే మేము విచ్చలవిడిగా అడ్మిషన్లు సేకరిస్తాం, మేము గడపగడపకి కూడా తిరుగుతాం మమ్మల్ని ఎవరూ ఆపుతారు అని మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. మేము అడ్మిషన్లు చేస్తాం విద్యార్థులను మబ్బు పెట్టి జాయిన్ చేపించుకుంటాం విద్యార్థులతో వేలకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేసుకుంటాం మా కళాశాలలో స్టేట్ ర్యాంక్ వచ్చింది మేము తిరుగుతాం మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోపోండి అనే విధంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత విచ్చలవిడిగా బరితెగించి మేనేజ్మెంట్ అడ్మిషన్లు చేస్తుంటే జిల్లా ఆర్ఐవో ఏమన్నా నిద్రపోతున్నారా లేక ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి మౌనంగా ఉన్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కళాశాలల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి బి.రోహిత్, నాయకులు ప్రశాంత్, వైభవ్, అరవింద్, జగన్, సురేంద్ర, రఫీ, ఆఫ్రిద్, సాయి తదితరులు పాల్గొన్నారు.




# కూటమి నాయకులు పాలనను గాలికొదిలేశారు

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అధికారంలో ఉన్న కూటమి నాయకులు పాలనను గాలికొదిలేశారని, ఇచ్చిన వాగ్దానాలను ఆదమరచి, ప్రజలను వెర్రివెంగళప్పలుగా భావించి, ప్రగల్భాలు పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి ప్రభుత్వం పై ఆరోపణలు గుప్పించారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు టీడీపీ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అడిగితే జైళ్లకు పంపడానికి కుయుక్తులు పన్నుతున్నారని, ఇదెక్కడి చోద్యమన్నారు. హత్యలు, ఆత్మహత్యలు విషయంలోను, పెళ్లికాని ఆడపిల్లల ప్రెగ్నెన్సీ విషయంలోను మన రాష్ట్రం రెండో స్థానం లో ఉండి, బీహార్ రాష్ట్రాన్ని మించిపోయింద ని ఆరోపించారు. గ్రామాల్లో అమ్మగా పిలిచే అంగన్ వాడీ టీచర్లపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని, ఇదేనా హామీల అమలుపై కూటమి నాయకులకు ఉన్న చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. 2023 డిశంబర్ లో 42 రోజుల పాటు నమ్మె సందర్భంగా ప్రతిపక్షపార్టీగా ఉన్న చంద్రబాబు అంగన్ వాడీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. వారు కోరిన న్యాయమైన డిమాండ్ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి పెండింగులో ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కల్తీల ఎరువులు, మందులు, విత్తనాలతో సతమతమవుతూ, కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు లేక తల్లఢిల్లి పోతున్న అన్నదాతలకు గిట్టుబాటు ధరలు కల్పించి, ఆసరా గా నిలబడాలని యువతకు ఉపాధి కల్పించాలని, లేని పక్షంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కౌటాయించడంతో పాటు, ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. ఆరోగ్య శ్రీ అనుపత్రులకు బకాయిలు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో కూటమి నాయకుల ఎన్నికల హామీల పై కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని ఆయన హెచ్చరించారు.



## ఆరోగ్యశాఖ సమన్వయ అవగాహన సదస్సులో పాల్గొన్న వైద్యులు శ్రావణ్ కుమార్, జస్వంత్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేసుకోవడం పట్ల వైద్యులు శ్రావణ్ కుమార్, నాగలాపురం వైద్యులు జస్వంత్ ఆధ్వర్యంలో శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ సమన్వయ అవగాహన సదస్సులో పాల్గొని పలు విషయాలు పై అవగాహన కల్పించారు... ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణీలు, కిశోర బాలికలకు అంగన్వాడీ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు... ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది శివకుమార్, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పామిడి మేజర్ న్యూస్:** పామిడి నందు ఈనెల (08-03-26)తేదీ ఆదివారం శ్రీ బావ సార క్షేత్రీయ కళ్యాణ మండపం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు





ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు లిఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు. మరియు రఘువీర్ కోరారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ.50వేలు విరాళం

**కదిరి, మేజర్ న్యూస్:** ఆమడగూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వాతంత్ర్య సమరయోధులు, వడ్డెర జాతి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకై రూ.50వేలును గురువారం వైఎస్ఆర్సిపి యాత్ర ఎగ్జిక్యూ టివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్, నాగరాజు, రమణ, శ్రీనివాసులు, లక్ష్మన్న, చౌడప్ప తదితరులు ఉన్నారు.



## వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డికి ఘన సన్మానం..



**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా వైసి గోవర్ధన్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద నూతనంగా వైయస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన వైసీ గోవర్ధన్ రెడ్డికి వైకాపా నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి పూలమాలలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి,, వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి, నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ, పట్టణ వైకాపా నాయకులు ఎస్.బాబు, మాజీ సర్పంచ్ కళ్ళుమరి శ్రీరాములు, పంచాయితీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, హరి, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, పట్టణ కార్యదర్శి రఘునందన్, నరేష్ రెడ్డి, ఎంపీటీసీ జయరామ్, సర్పంచ్ హనుమంతరాయప్ప, వైఎస్ఆర్సిపి యువ నాయకులు దివాకర్, సీనియర్ నాయకులు నారాయణస్వామి, రుద్రప్ప, లక్ష్మీనారాయణ, మల్లేషప్ప,, కాలేనాయక్, ప్రభాకర్, శశి, మంజునాథ్, కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కుంచిటిగ వక్కలిగ సంఘం చైర్మన్ పదవి ఇరిగేపల్లి శ్రీనివాస్ మూర్తికి దక్కే అవకాశం?.



**అగళి మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గం కుంచిటిగ వక్కలిగ సంఘం అధ్యక్షుడిగా అగళి మండలం ఇరిగేపల్లి శ్రీనివాస్ మూర్తికి చైర్మన్ పదవిని అందుకోవడానికి తనదైన శైలిలో ఆయన పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మడకశిర, అమరాపురం,గుడిబండ,రోళ్ళ మండలంలో ఇరిగేపల్లి శ్రీనివాస్ మూర్తి కలియ తిరుగుతూ తనకే చైర్మన్ పదవి దక్కేలా ఇప్పటికే ఎంపికైన ఆయా మండలాల డైరెక్టర్లతో విడివిడిగా స్వయంగా కలుసుకొని మంతనాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో తనకు చైర్మన్ పదవికి కావలసిన మెజార్టీ డైరెక్టర్ లందరూ ఇరిగేపల్లి శ్రీనివాస్ మూర్తి వైపు మొగ్గు చూపుతున్నట్లు తాజా పరిణామాల వల్ల తెలుస్తోంది.అగళి మండలంలో అయితే మిగతా 5 మంది డైరెక్టర్లు అందరూ ముక్తకంఠంతో ఏకగ్రీవంగా తీర్మానించి చైర్మన్ పదవి అగళి మండలానికే ఈసారి దక్కించుకోవాలనే తపనతో అందరూ పని చేస్తూ ఎవరికి వారు వారికి అనుకూలంగా ఉన్న వేరే మండలాల్లోని డైరెక్టర్లతో ఫోన్లో సంప్రదిస్తూ చైర్మన్ పట్టాభిషేకానికి శ్రీనివాస్ మూర్తికి రంగం సిద్ధం చేస్తున్నట్లు వదంతులు వినిపిస్తున్నాయి. దీనికి తోడు పక్కనున్న రొళ్ళ మండలంలో బలంగా ఉన్న కీలక నేత బరిలో లేకపోవడం కూడా తనకు అవకాశం కలిసి వచ్చిందని ఆయన చెబుతున్నారు. ఆయనకు మడకశిర నియోజకవర్గంలో మెజార్టీ డైరెక్టర్ లందరూ మద్దతు తెలుపుతున్నట్లు అగళీ మండలంలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. పార్టీలకతీతంగా మడకశిర ప్రాంతం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ చేదోడు వాదోడుగా ఉంటూ ఎవరికి ఎలాంటి సమస్య వచ్చి నను కుంచిటి గ వక్కలి గ కులస్తు బాంధవులందరికీ తన సహకారం ఉంటుందని ఇరిగేపల్లి శ్రీనివాస్ స్ఫూర్తి అనుభవం ఉన్న వ్యక్తిని ఒకసారి అవకాశం ఇవ్వండి సేవ చేస్తానని ఆయన డైరెక్టర్లు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు.

## దివ్యాంగ పిల్లలకు దుప్పట్లు పంపిణి

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి డిపోనందు అసి స్టెంట్ డిపోక్లర్క్ గా పనిచేయుచున్న నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,అమడగూరు వెంకటరమణ తన మనవరాలి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం ఆర్.డి.టి, మొటుకుపల్లి లో చదువుతున్న 70 మంది విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రతి ఏటా తన మవనరాలి పుట్టి నరోజుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో రిటైర్డు ఉద్యోగుల ప్రధాన సలహాదారుడు హరిమోహన్,శివకృష్ణ, అశోక్,ఆర్.డి.టి సెక్టర్ టీంలీడర్ మధు సూదన్ రెడ్డి, ఆర్డి. డైరెక్టర్ రఘురాం తదితరులు ఉన్నారు.



## మహా సంకల్పపాదయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

**కదిరి, మేజర్ న్యూస్:** ఆర్డిటి సంస్థకు చెందిన ఎఫ్సిఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీ నుంచి కదిరి నుంచి అమరావతికి మహా సంకల్పపాదయాత్ర చేపడుతున్నామని జేఏసీ కన్వీనర్లు జాకీర్ హుస్సేన్, ఆర్. హరిప్రసాద్, జై భీమ్ రామాంజనేయులు ఆదినారాయణ తెలిపారు. గురువారం పట్టణంలో పాదయాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ స్పెయిన్ దేశానికి చెందిన డాక్టర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాకు వచ్చి ఆర్డిటి సంస్థను నెల్కొల్పారన్నారు. సంస్థ ద్వారా బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారు చేసిన కృషి అమోఘం అన్నారు. ముఖ్యంగా జిల్లాలో అంటరానితనం కారణంగా వెనుకబడిన వారి అభివృద్ధికి కృషి చేశా రని, ఇల్లు, విద్యా, వైద్యం ఇలా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించి బడుగు బలహీన వర్గాల ఆర్డిటి సంస్థ చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం విదేశాల నుంచి సంస్థకు వచ్చే ఫండ్స్ఆగిపోయాయని, ఆ సంస్థకు సంబంధించిన ఎఫ్ సి ఏ ఆర్ ను రెన్యువల్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లను డిమాండ్ చేశారు. గతంలో జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు సైతం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రెన్యువల్ చేయించక పోవడంతో సంస్థ మనుగడ కష్టమైందని తెలిపారు. ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ కోసం మహా పాదయాత్ర చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు వేణు గోపాల్, దిల్షాద్ రమణమ్మ,ఫాతిమా బేగం,వెంకటమ్మ, శాంతమ్మ, అనిమల ప్రసాద్ రాజు, అక్మల్, నూర్భాన్, పిఎస్ అహ్మద్, హుదాబక్షు తదితరులు ఉన్నారు.



# వాల్మీకి బోయుల చిరకాల వాంఛ నెరవేర్చాలి

## వాల్మీకులను తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అన్ని రంగాలలో వెనుకబడి దుర్భర జీవనం సాగిస్తున్న వాల్మీకి, బోయలను గిరిజన జాబితాలో చేర్చాలన్న చిరకాల వాంఛ నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాటవేత ధోరణి అవలంబిస్తున్నాయని మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనుమ ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా వాల్మీకి బోయలను మైదాన ప్రాంతంలో బీసీలుగా, ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీలుగా గుర్తించడం వలన రాజ్యాంగ బద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్ సౌకర్యాలు, ప్రయోజనాలు, హక్కులు అందకుండా పోతున్నాయన్నారు. గత పాలకుల అనాలోచిత చర్య, నిర్లక్ష్యపూరిత విధానాలు కారణంగా ఒకే రాష్ట్రంలో వాల్మీకి బోయలు రెండు సామాజిక వర్గాలు గా పరిగణ పొందడం జరుగుతోందని, తద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులు కోల్పోవాల్సి వస్తోందన్నారు. రాజ్యాంగ బద్ధంగా లభించే ఉద్యోగ, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యత అందరి పరిస్థితి నెలకొందన్నారు. గత పాలకుల విధానాల కారణంగా నష్టపో తున్న వాల్మీకి బోయ లను ఇస్తీ జాబితాలో చేర్చాలని దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు తగు న్యాయం చేయడం లేదన్నారు. రాష్ట్రం లోని వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితి, రాజ్యాంగం కల్పించిన హక్కులు లభించక పడుతున్న ఇబ్బందులను గత ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, తాము అధికారంలోకి రాగానే వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తా మంటూ ఎమ్మిగనూరు, ఆలూరు బహిరంగ సభలలో చంద్రబాబు ప్రకటించడం జరిగిందానిని తెలిపారు. అలాగే 2019 ఎన్నికల సమయంలో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు బహిరంగ సభలో వాల్మీకి బోయ ల సమస్యలను పరిష్కరిస్తామంటూ ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో చంద్ర బాబు తమకు



హామీ ఇస్తూ సత్యపాల్ కమిషన్, కారం శివాజీ కమిషన్ల ప్రతిపాదనల ఆధారంగా అమలు చేస్తామని ప్రకటించి, అధికారం పొంది రెండు సంవత్సరాలు కావస్తున్న తగు చర్యలు తీసుకోలేదన్నారు. తమ సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో కాదంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వాల్మీకి బోయలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన హక్కులు పొందడా నికి, తమ చిరకాల వాంఛాయన ఎస్టీ జాబితాలో చేర్చాల న్న డిమాండ్ నెరవేర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రుద్రంపల్లిలో జూదరులు అరెస్ట్ ..

## రూ.9100 స్వాధీనం



**కుందుర్పి(మేజర్ న్యూస్):** మండల పరిధిలోని రుద్రపల్లిలో పేకాట స్థావరం పై ఎస్సై మహేష్ ఆయన సిబ్బంది గురువారం మారువేషంలో దాడిచేసి ఐదుగురు పేకాట రాయుడుల అరెస్టు చేసి వారివద్దనుండి 9100 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

# ఘనంగా మాజీ జెడ్పిటిసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి జన్మదిన వేడుకలు

## అభినందనలు తెలిపిన జమ్మల బండ గ్రామపంచాయతీ నాయకులు



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం మాజీ జెడ్పిటిసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి జన్మదిన సందర్భంగా జమ్మల బండ గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ వెంకటేష్, గోపాల్ నాయక్, తిమ్మప్ప, జవనడుకు రంగ , టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు రాబోయే రోజుల్లో రాజకీయంగా ప్రజలకు సేవలు అందించి స్నేహ సంబంధం తో నిండు నూరేళ్లు జన్మదిన వేడుకలను చేసుకోవాలని దేవుడు ఆశీస్సులు ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం కనిపించరాదు..

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిప కమిషనర్ ఎం జస్వంత్ రావు..




**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని వివిధ రోడ్లపై చెత్త కనిపించకూడదని ప్రజారోగ్య అధికారులు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కమిషనర్ జస్వంత్ రావు స్పష్టం చేశారు . గురువారం రామచంద్ర నగర్, ఎంజీ కాలనీ, షిరిడి నగర్ శ్రీనివాస్ నగర్ లో జరుగుతున్న రోడ్ల పరిశుభ్రత పనులను గురించి కార్మికులతో మాట్లాడారు పబ్లిక్ తో ప్రతిరోజు వర్కర్స్ వస్తున్నారా చెత్తను సకాలంలో తరలిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజలతో కమిషనర్ మాట్లాడారు. చెత్తను నగరపాలక సంస్థ సిబ్బందికే అందించాలన్నారు. అనంతరం ఆర్ఎఫ్ రోడ్డు, వేణుగోపాల్ నగర్, గుత్తి రోడ్డు సూర్య నగర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడంతో పాటు కాలువల చుట్టు పక్కల ఉన్నటువంటి పిచ్చి మొక్కలను కూడా తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు శానిటేషన్ ఇన్స్పెక్టర్లుకు, కమీషనర్ ఆదేశించారు. అనంతరం రైల్వే స్టేషన్ నుంచి క్లాక్ టవర్ వరకు డివైడర్ మధ్యలో ఉన్నటువంటి చెత్తమట్టిని






ఆర్టికల్చర్ వారు క్లీన్ చేయడం జరిగింది వాటిని వెంటనే ఎత్తించాలని సంబంధించిన శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. అనంతరం అన్నా క్యాంటీన్ రైల్వే స్టేషన్ వద్ద సందర్శించి అల్పాహారం నాణ్యతన, పరిసరాల పరిశుభ్రత సమయ పాలన గురించి ప్రజలతో నేరుగా మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ, 24 గంటల్లోపు చెత్తకుప్పలను తొలగించడం కాలువ పూడిక పనులను క్రమం తప్పకుండా జరిగే విధంగా పర్యవేక్షించుకోవాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలకు, కమీషనర్ ఆదేశించారు, కమిషనర్ వెంట ఎమ్ హెచ్ ఓ నరసింహ శానిటేషన్ ఇన్స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.



# తక్షణ సాయం అందజేత

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు తహ సీల్దార్ కార్యాలయం నందు ఆఫీస్ సబా ర్డినేట్ (ఓఎస్) గా పని చేయుచున్న షేక్ షామీర్ బాషా అనారోగ్యంతో బుధ వారం రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందారు.వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలు నిమిత్తం తక్షణ సహాయంగా 25000 రూపాయలను తహసిల్దార్ రవి నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, వీఆర్వో,లు కార్యా లయ సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

# చింత చెట్టుపై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లి వద్ద గురువారం చింత చెట్టుపైనుండి పడి ఒడిసిలోని బీసీ కాలనీ చెందిన ఉత్తప్ప తీవ్రంగా గాయపడ్డాడు. కూలి పని నిమిత్తం చింత చెట్టులో చింతకాయలను జులిపేందుకు దాది రెడ్డిపల్లి వెళ్లి చింతచెట్టు పైనుండి ప్రమాదవశాత్తు కాలుజారి పడి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో అతని కుడికాలు పూర్తిగా విరిగి గాయపడ్డారు. వెంటనే 108 హేమలత ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## పారిశుద్ధ్య కార్మికులకు సామగ్రి పంపిణీ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే అందరికీ సంపూర్ణ ఆరోగ్య మని మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని 13 పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు తోపుడు బండ్లు, బకెట్లు సామాగ్రిన ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు విచ్చేశారు. అధికారులు స్థానిక టిడిపి నేతలతో కలిసి మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పరిశుభ్రతే దేంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ పంచాయతీలను బలోపేతం చేస్తున్నాయని, గ్రామస్థాయి నుంచి పారిశుధ్య కార్మికులు సంపత్ చెత్త తయారీ కేంద్రాలకు ఈ తోపుడుబండ్ల ద్వారా ఇంటింటా చెత్తను సేకరించి సంపదతో చెత్త కేంద్రాలకు తరలించి అక్కడ విరివి రిగా చెత్తను వేరు చేసి దానిని విక్రయించగా వచ్చే ఆదాయాలతో పంచాయితీ అభివృద్ధికి మూలాలుగా మారుతున్నాయని, కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి ద్వారా నిరంతరం రాష్ట్ర అభివృ ద్ధికి కృషి చేస్తుందని, గ్రామాభివృద్ధి దేశ అభివృద్ధి అన్నారు. పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో పార్టీ శ్రేణులు పాత్ర కీలకమని ఎన్నికల హామీల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని కొనియా డారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్య క్రమంలో పారిశుభ్రత ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈవో ఆర్డీ బాబురావు, సింగల్ విండో ప్రెసిడెంట్ కమ్మల వెంకటరమణ, మాజీ జడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, నాగభూషణం నాయుడు, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, తనకల్లు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, గ్రామ కమిటీ కన్వీనర్ బూసిపల్లి నరసింహారెడ్డి, నాసు నరసింహులు, గిలేటు వెంకటరమణ, కార్యదర్శులు, గ్రామ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తాత్కాలిక సీనియారిటీ జాబితాను సరిదిద్దాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీల తాత్కాలిక సీనియారిటీ జాబితాను తప్పులు దొర్లాయని, జాబితాను సరిదిద్దాలని నగరపాలక సంస్థ కమిషనర్ రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రాజ్ కోరారు. గురువారం నగరంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 2019 సచివాలయ ఉద్యోగ నోటిఫికేషన్ లో అర్హత సాధించిన వాళ్లు కేవలం 57 మంది మాత్రమే ఉద్యోగాలకు అర్హత సాధించారన్నారు. మిగిలిపోయిన ఉద్యోగాలకు ఒక కమిటీని నియమించి 15 గ్రాసు మార్కులు కలిపి జీవో నెంబర్ 166 ద్వారా మిగిలిన ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన ఉద్యోగస్తులు మెరిట్ ద్వారా ఎన్నికైన 57 మంది ఉద్యోగ సీనియారిటీకి ఇబ్బంది కలగకుండా చూడాలని 166వ జీవో స్పష్టంగా చెబుతున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల 57 మంది సీనియారిటీ లో వెనుకకు వచ్చే విధంగా చేశారన్నారు. మిగిలిన రెండవ జాబితా , 2021 నోటిఫికేషన్ లో ఉద్యోగుల సీనియార్టీ జాబితాలో కూడా తప్పులు దొరలాయని 254 మంది ఉద్యోగుల సీనియారిటీ జాబితాను పద్ధతిగా ర్యాంకుల వారీగా ఉద్యోగంలోకి వచ్చిన డేటా ఆధారంగా సక్రమంగా సక్కదిద్ది ఉద్యోగుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి తిప్పేస్వామి,హరి, రవి, మారుతి, రమేష్, వీరేష్, రాజయ్య, శ్రీకాంత్, గిరి ప్రసాద్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తెగిపడి పాడి ఎనుము మృతి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లి గ్రామంలో విద్యుత్ తీగ తెగిపడి యెనుము మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. గురువారం రైతు రమేష్ తెలిపిన వివరాల మేరకు నాలుగు నెలల క్రితం యెనుమును రూ.80,000 వేల రూపాయలకు యెనుమును కొని తెచ్చి జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే ప్రమాదవశాత్తూ యెనుము మృతి చెంది తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. తన కుటుంబానికి జీవనాధారం అయిన పాడి యెనుము మృతి చెందడం పట్ల దిక్కు తోచని స్థితిలో ఉన్నామని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, విద్యుత్ అధికారులు, పశు సంక్షేమ శాఖ అధికారులు తనను తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

### బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా
## వీరశెట్టి సాయికుమార్ ఎంపిక



**హిందూపురం మేజర్ న్యూస్:-** బీజేవైఎం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శిగా వీర శెట్టి సాయికుమార్ ను బిజెపి అధిష్టానం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా విభాగంలో గతంలో బీజేవైఎం హిందూపురం పట్టణ ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం శ్రీ సత్యసాయి జిల్లా కోశాధికారిగా, బీజేవైఎంశ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించినాను. అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేయడం జరిగింది. జిల్లా పార్టీ నేను గతంలో చేసిన సేవలను గుర్తించి ప్రస్తుతం భారతీయ జనతా యువ మోర్చా శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శిగా నన్ను నియమించినందుకు జిల్లా పార్టీకి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బిల్లు కుళ్ళాయి యాదవ్ కి ఇందుకు సహకరించిన పెద్దలు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ , బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి , బిజెపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జివిశేఖర్ , బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మిట్టా వంశీ , బిజెపి రాష్ట్ర నాయకులు మేడికుర్తి హరి లకు ఇందుకు సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, హిందూపురం అసెంబ్లీ నాయకులకు అందరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ విస్తరణకు, పార్టీలో యువ శక్తిని పెంచేందుకు, పార్టీ చేబట్టబోయే అన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ పార్టీ అభివృద్ధికి నా శాయశక్తులా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను అన్నారు.

### తాగునీటి ఎద్దడిపై
### ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవ
# అభినందనీయం

- రాప్తాడు నియోజకవర్గంలో 52 గ్రామాలకు రూ. 50 కోట్లు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి పై హర్షం
- దళిత సైన్యం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం సుజాత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వేసవి కాలం దృష్ట్యా రాప్తాడు నియోజకవర్గం లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల కోసం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమని దళిత సైన్యం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం. సుజాత గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో రాప్తాడు నియోజకవర్గం, సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మంత్రులను కలిసి అనేక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారని కొనియాడారు. ప్రధానంగా రాప్తాడు నియోజకవర్గం, అనంతపురము రూరల్ మండలములోని 27 గ్రామాలకు, ఆత్మకూరు మండలములోని 25 గ్రామాలకు నీటిని అందిస్తున్న సత్యసాయి నీటి పథకానికి 30 ఏళ్ల గడిచిన తరుణంలో... నీటి సరఫరాలో అంతరాయాలు వస్తున్న నేపథ్యంలో అభివృద్ధి చేయడానికి ఈ 52 గ్రామాలకు గాను రూ. 50 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే సునీతమ్మ కోరారని తెలిపారు.అనంతపురం రూరల్ మండలములోని 12 గ్రామాలకు, రాప్తాడు మండలము లోని 26 గ్రామాలకు ఇంతవరకు సరైన నీటి సౌకర్యం లేదన్న విషయాన్ని వివరించి నీటి సమస్యను తీర్చడానికి 55 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎంని ఎమ్మెల్యే కోరారని తెలిపారు. సత్యసాయి జిల్లా పరిధిలో ఉన్న రాప్తాడు నియోజకవర్గంలోని 3మండలాలు రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలోని అన్ని గ్రామాలకు తాగునీటి అవసరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి సిపిడబ్ల్యుఎంఎస్ పథకం నిర్మాణానికి రూ. 180.00 కోట్లు మంజూరు చేయాలని కోరారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని అత్యవసర నీటి సరఫరా పనులను అమలు చేయడం కోసం సిపిడబ్ల్యుఎంఎస్ యోజన కింద నిధులు మంజూరు చేయాలని పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే కోలారని తెలిపారు. రామగిరి, కనగానపల్లి, సి.కె.పల్లి, రాప్తాడు మరియు ఆత్మకూరు మండలాల ప్రజల నుంచి అందిన ప్రజా సమస్యలకు సంబంధించి. పై మండల్లాల్లో కొన్ని గ్రామాలలో రోడ్లు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయను,. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకుగాను రూ. 11.50 కోట్లు రూపాయల నిధులు మంజూరు చేయమని పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే సానుకూలంగా ఎంతో అభినందనీయమని తెలిపారు. వెంటనే రూ. 11.50కోట్ల రోడ్ల పనులకు అనుమతులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా.. నిరంతరం పరితపిస్తూ ముందుకు వెళ్తున్నారని కొనియాడారు.

### పి.రామ్మోహన్ రావు
## 21వ వర్ధంతి మహాసభ



**హిందూపురం మేజర్ న్యూస్:-** నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు గురువారం నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు కార్మిక ఆశాజ్యోతి, రాజీవ్ రత్న అవార్డు గ్రహీత, ఎస్సార్ బీఎస్, ఎస్ బి టి సృష్టికర్త స్వర్గీయ పి. రామ్మోహన్ రావు 21 వ వర్ధంతి మహాసభ ను హిందూపురం డిపో నందు డిపో కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వర్ధంతి మహాసభకు విశిష్ట అతిథులుగా ఎన్ ఎం యు ఏ కడప జోనల్ కార్యదర్శి ఎం .చెన్నారెడ్డి హాజరవ్వడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశిష్ట అతిథులుగా హాజరై జోనల్ సెక్రెటరీ ఎం. చెన్నారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ పి.రామ్మోహన్ రావు మంచికి మానవత్వానికి మారుపేరుగా నిలిచి అందరి హృదయాలలో చరగని ముద్ర వేశారని, ఆర్టీసీ ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింప చేశారని మరి ముఖ్యంగా ఆర్టీసీ చరిత్రలోనే ప్రతి ఆరు నెలలకు ఒక ఆటోమేటిక్ డి ఎ ను ప్రవేశపెట్టింప చేశారని, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టిలను ప్రవేశ పెట్టింపజేసింది మన స్వర్గీయ పి. రామ్మోహన్ రావు నని, గ్రేడ్ -3 ని రద్దు చేయించిన ఘనత కూడా మన స్వర్గీయ పి. రామ్మోహన్ రావు దేనని, 2003 సంవత్సరంలో స్వర్గీయ పి. రామ్మోహన్ రావు ఆరోగ్యం పూర్తిగా క్షీణించినప్పటికీ ఒంటి చేత్తో యూనియన్ ను గెలిపించిన సత్తా ఉన్న దమ్మున్న నాయకుడు స్వర్గీయ పి. రామ్మోహన్ రావు ని, ఒక ఇండిపెండెంట్ ట్రేడ్ యూనియన్ ను స్థాపించి దాదాపు 38 సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా అనేక విరోచితమైన, విజయవంతమైన ఉద్యమాలు నడిపి చివరికి అలిసి సొలసి 2005 మార్చి ఐదున స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ, ఆ మహానుభావుడు ఎక్కడున్నా వారి అడుగుజాడల్లో నడవాలని, వారి ఆశయాలను కొనసాగించాలని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమం డిపో కార్యదర్శి శ్రీ సి. వెంకటేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రాజారెడ్డి , రీజినల్ ఉపాధ్యక్షులు టి వలి సాబ్ ,డిపో చైర్మన్ కిరణ్ కుమార్ , డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బి ఫక్రుద్దీన్ ,డిపో ట్రెజరర్ రవిచంద్ర , గ్యారేజ్ కార్యదర్శి రాంప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తిని తీర్చడానికి
## చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

- మంత్రి ఆశీస్సులతో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు
- ప్రారంభించిన హరీష్ బాబు



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** వేసవిలో ప్రజలు బాటసారుల దాహార్తిని తీర్చడానికి దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గురువారం ధర్మవరం బీజేపీ నాయకులు వద్దే శ్రీనివాసులు, బోయ నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని హరీష్ బాబు ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం అక్కడికి వచ్చిన



ప్రయాణికులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, మరియు స్థానిక ప్రజలకు స్వయంగా చల్లని తాగునీటిని అందించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో చలివేంద్రాలు దాతలు ఏర్పాటు చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించడం ఒక గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. వేసవి కాలంలో దాహార్తిని నివారించడం మాత్రమే కాకుండా, ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజా సేవే ప్రధాన ధ్యేయంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేసిన వద్దే శ్రీనివాసులు, బోయ నరసింహులను హరీష్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా బీజేపీ తరఫున ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామని నాయకులు స్పష్టం చేశారు.



## 24 నుంచి టెక్నికల్ సింపోజియం ఐ 2కె26

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జెఎన్టియుఏ అనంతపురం విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం టెక్నికల్ సింపోజియం ఐ 2కె26 బ్రోచర్, పోస్టర్లను గురువారం ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య చేతుల మీదుగా ఉపకులపతి కార్యాలయంలో ఎలక్ట్రికల్ విభాగాధిపతి, కన్వీనర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రామ శేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి.దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎం.రామ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యక్రమాన్ని ఈ నెల 24, 25 వ తేదిలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫాకల్టీ తరుపున ఎం. నాగ చైత్ర, ఫిరోసి కౌసర్ అహమ్మదియ, కోఆర్డినేటర్గా, విద్యార్థుల తరపున కె.విజయ్ కుమార్, డి. మోనికా కోఆర్డినేటర్స్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య పి.సుజ త, ఆచార్య ఆర్. కిరణ్మయి, డాక్టర్ బి. జితేంద్రగౌడ్, డాక్టర్ ఎస్.శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు, మాజీ ఆచార్యులు వి.శంకర్, శ్యాంబాబు, ఎలక్ట్రికల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన వారికి ఉపకులపతి అభినందనలు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** జెఎన్టియుఏ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో బుధవారం ఇన్ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు వారు నిర్వహించిన ఆన్లైన్ ప్రాంగణ నియామకాల్లో 112 మంది ఎంపిక కాగా, వారిలో గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 8 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి ఆచార్య వి.బి.చిత్ర తెలిపారు. ఎంపిక చేసిన వారికి డిజిట్స్ స్పెసిలిస్ట్ ఇంజినీర్ గా ఉద్యోగాలిస్తూ, సంవత్సరానికి 6.25ఎల్పిగా ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులను ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, ఓఎస్డి ఆచార్య ఎన్.దేవన్న, యూనివర్సిటీ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎస్.వసుంధర, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య బి.దిలీప్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

## ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో పెద్దవడుగూరు మండలం విద్యార్థికి బహుమతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జెఎన్టియుఏలో జరిగిన జిల్లాస్థాయి విజ్ఞాన వారోత్సవాలు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో సివి రామన్ పాత్రధారి వికాస్ 5వ తరగతి ఎంపీపీఎస్ గుత్తి అనంతపురం పెద్ద వడుగూరు మండలం మొదటి బహుమతి లభించింది. దీంతో బాలుడికి బహుమతిని, ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్సిపి ఎస్ ఈ సి సభ్యులు గోవర్ధన్ రెడ్డికి ఘన సన్మానం



**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా వైసీ గోవర్ధన్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, మండల కన్వీనర్ రామిరెడ్డి అదేవిధంగా నాయకులు ఎస్ ఈసి సభ్యులు గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయనకు నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### జనసేన నాయకుడిపై టిడిపి దాడిని తీవ్రంగా ఖండించిన

# జనసేన నేతలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు రామాంజి నాయక్ పై టిడిపి నాయకులు చేసిన దాడిని జనసేన పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు.జనసేన నాయకుడితో పాటు కార్యకర్తలు రమేష్ నాయక్ ,జ్యోతి భాయ్ , వెంకటలక్ష్మి ల పై తెలుగుదేశం పార్టీ కి చెందిన కొంతమంది కాపు కాచి దాడి చెయ్యడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ నాయకుడు రామాంజి నాయక్ కి రూ" 3లక్షలు విలువ చేసే నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే అప్పగించారని దానిని చూసి ఓర్వలేకనే కొంతమంది టిడిపి నాయకులు తమపై రాళ్లతో, కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు.రోడ్డు వేయడానికి కంకర తోలుతుండగా అడ్డగించి తమపై దాడి చేశారని తెలిపారు.తీవ్రంగా గాయపడిన తాము ఆసుపత్రికి వెలుతుంటే ఇంటి దగ్గరకు వచ్చి మరోసారీ దాడి చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే తాము శింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి చేరి తలకు కుట్లు వేయించుకున్నానని తెలిపారు.పరిస్థితి విషమించడంతో తనని అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారని తెలియజేశారు.తమపై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో జనసేన నాయకులు కాంట్రాక్ట్ పనులు చేయడం నేరమా అని వారు ప్రశ్నించారు. స్వయంగా ఎమ్మెల్యే శ్రావణి అక్కతో మాట్లాడుకుని పనులు చేయించుకుంటున్నా వారు దాడి చేయడం హేయనీయమైన చర్యని అభివర్ణించారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ శింగనమల నియోజకవర్గ ఇంఛార్జ్ సాకే మురళీకృష్ణ,మండల అధ్యక్షులు తోట ఓబులేష్ ,ఎర్రిస్వామి, జిల్లా కార్యదర్శి చొప్పా చంద్ర శేఖర్ ,జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి రామాంజి నాయక్ ని పరమర్శించారు.జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.దాడి చేసిన వారిని శిక్షించాలని పోలీస్ శాఖకు తెలియజేశారు.

# మహిళల హక్కుల కోసం రాజీలేని పోరాటం

### – సదాశివన్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అనంతపురం రూరల్ మండలం లో ఐదుకల్లు సదాశివాన్ కాలనీ లో ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య జెండాను రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద ఆవిష్కరించి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి ఎన్నో దశాబ్దాలు గడిచినా మహిళలకు ఇప్పటికీ సంపూర్ణ భద్రత, సమాన హక్కులు లభించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, గృహహింస, పని ప్రదేశాల్లో అవమానాలు పెరుగుతుండటం అత్యంత ఆందోళనకరమన్నారు. ఈ దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.మహిళలు సమాజంలో సగం భాగస్వాములు అయినప్పటికీ నిర్ణయాత్మక స్థానాల్లో వారికి సరైన ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మహిళా సాధికారతపై ప్రభుత్వాలు మాటలకే పరిమితమవుతున్నాయని, అమలులో మాత్రం మహిళలకు న్యాయం జరగడం లేదని అన్నారు.మహిళల భద్రత కోసం కఠిన చట్టాలు ఉన్నా, అవి సమర్థవంతంగా అమలు కాకపోవడం వల్ల నేరస్తులకు భయం లేకుండా పోయిందని తెలిపారు. మహిళలకు సమాన వేతనం, ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి మౌలిక హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే ప్రతి అణచివేతకు వ్యతిరేకంగా మహిళా సంఘాలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకులు హనుమక్క, ఉల్లిగమ్మ ,పెద్దక్క, సుజాత, మాధవి, అంజనమ్మ రెడ్డమ్మ అనిత, ఈరమ్మ రాజమ్మ, హారతి ,పార్వతి తుమ్మలక్క తదితరులు పాల్గొన్నారు.

### సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా

## ప్రజాస్వామ్యవాదులు గళమెత్తాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు అంతర్జాతీయ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇరాన్పై దాడులకు దిగడం అంతర్జాతీయ చట్టాలను అపహాస్యం చేయడమేనని వైఎస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబిబుల్లా గురువారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు శాంతి చర్చలు జరుగుతున్న తరుణంలోనే, ఐక్యరాజ్యసమితి నిబంధనలకు విరుద్ధంగా ఇరాన్పై బాంబు దాడులు చేయడం అమానుషమని పేర్కొన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా ఇరాన్ సార్వభౌమాధికారాన్ని కాలరాస్తూ జరుపుతున్న ఈ భీకర దాడులను భారతదేశ ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ దాడులు కేవలం సైనిక చర్యలు మాత్రమే కావని, ఇవి పచ్చి సామ్రాజ్యవాద కాంక్షకు, ఒక స్వతంత్ర దేశాన్ని అణచివేయాలనే అహంకారానికి నిదర్శనమని విమర్శించారు.ఈ యుద్ధం వల్ల ఇప్పటికే వందలాది మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు.పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఈ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, దీని ప్రభావం నేరుగా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సామాన్య ప్రజలపై పడుతోందని పేర్కొన్నారు. నిత్యావసర ధరలు పెరిగి పేదవాడి బతుకు భారమౌతోందని తెలిపారు. సామ్రాజ్యవాదం ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రమాదకరమని, తక్షణమే యుద్ధాన్ని ఆపి దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అదేవిధంగా ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి వేదికగా భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశాలు శాంతి చర్చలకై చొరవ చూపాలని హాబిబుల్లా విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఇరాన్ సమస్య మాత్రమే కాదని, సామ్రాజ్యవాద విస్తరణను అడ్డుకోకపోతే భవిష్యత్తులో ఏ దేశానికైనా ఇలాంటి పరిస్థితి ఎదురుకావచ్చని వారు హెచ్చరించారు.




## విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి..

### జెఎన్టియుఎ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి జెఎన్టియు రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య సూచించారు. జెఎన్టియుఏ కళాశాల స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని గురువారం ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల వల్ల విద్యార్థుల్లో సామాజిక నైపుణ్యాలు, కమ్యునికేషన్ నైపుణ్యాలు అభివృద్ధిచెందుతాయని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో గెలుపు ఓటములు సహజసమని క్రీడల ద్వారా ఆ లక్షణాలను పెంపొందించుకునేందుకు దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ బోజిరెడ్డి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ నారాయణరెడ్డి తోపాటు పలు విభాగాల హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.

## ఇమామ్లకు, మౌజన్లకు

# రంజాన్ తోఫా పంపిణీ..!

- రూ.3 లక్షల30 వేలు తోఫా పంపిణీ చేసిన వీరాపురం ఫయాజ్‌బాషా
- సుఖ సంతోషాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలి
- ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి
- ఫయాజ్ బాష








**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం లా గానే ఈ సంవత్సరం కూడా ఇమామ్లకు, మౌజానులకు ఫయాజ్ భాష ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాషగురువారం తన నివాసంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ఇమామ్లను మౌజానుల ఫయాజ్ భాషా ట్రస్ట్ ద్వారా దాదాపు 33 మసీదుల ఇమామ్ లకు రూ. 6,500, మౌజన్లకు రూ.3,500చప్పున రూ.3 లక్షల30 వేలు కానుకగా ఫయాజ్ తన కుమారునితో కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిపత్రిలోని ముస్లిం మత గురువులు మాట్లాడుతూ ఫయాజ్ భాషా ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాషా మాట్లాడుతూ ఫయాజ్ ట్రస్టు ద్వారా పేద ప్రజల కోసం వడ్డీ లేని రుణాలు,రక్త పరీక్షా ల్యాబ్, ఇంటి పట్టాల పంపిణీ,టీబీ పేషెంట్లకు పౌష్టిత ఆహార కిట్లు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సేవా కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా చేయడం జరిగింది అన్నారు. ఇలా పేద ప్రజల సేవ చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని అని అన్నారు. రాబోవు కాలంలో ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ముస్లిం మత గురువులు,తాడిపత్రి లోని అన్ని మసీదుల ఇమాములు మౌజన్ లు,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సైన్స్ మేళా విజేతలకు అభినందనలు



**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీ విజేతలకు శుక్రవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బొమ్మల తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 28వ తేదీ మండల కేంద్రంలో జరిగిన మండలస్థాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల సైన్స్ ఫేర్ పోటీలలో 2వ బహుమతి సాధించిన పాఠశాల విద్యార్థులు అభిరామ్ ,అర్చన లను,వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆపిలేపల్లి మండలపరిషత్ ప్రాథమికపాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అభిన సభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బొమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎంపిక చేసుకున్న సేంద్రీయ వ్యవసాయం వలన వచ్చే మంచి ఫలితాలు అనే ప్రాజెక్ట్ నేటి ప్రజలకు ఎంతో అవసర మైనది అని,సేంద్రీయ వ్యవసా య విధానాలు,ఉపయోగాలు గురించి విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు, విద్యార్థులు చిన్నప్పటినుంచే శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని,ప్రతిఅంశాన్ని సున్నితంగా పరిశీలించాలని, అప్పుడే వారిలో ఆలోచనా సామర్థ్యం పెరుగుతుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సైన్స్ ఫేర్ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులు అభిరామ్,. అర్చన కు జ్ఞాపికను అందచేసి అభినందించారు. అనంతరం ప్రాజెక్ట్ కు గైడ్ టీచర్ రాజాను, ఉపాధ్యాయుసిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా పూలమాల ధూశాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుహనుమంతరాయుడు , పాఠశాల కమిటీ ఛైర్మన్ తిమ్మరాజు, ఉపాధ్యాయులు నాగేశ్వరి,సురేష్ బాబు , లోకేష్,విద్యారుల తల్లిదండ్రులు లక్ష్మీ , మద్రిస్వామి , సావిత్రమ్మ , మంజునాథ పాల్గొన్నారు.



## దుర్గమ్మను దర్శించుకున్న
# జేసీ దంపతులు

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** విజయవాడలో వెలసిన కనకదుర్గ అమ్మవారిని గురువారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సతీ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు జేసీ దంపతుల ను వేదమంత్రోచరణతో ఆశీర్వదించారు.

## పేద కుటుంబాలకు
# రంజాన్ తోఫా

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** ముస్లిం సోదరులకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో రంజాన్ పండుగ ఒకటి. 30 రోజుల పాటు ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఉండి..పర్వదినంను జరుపుకోవడం ఆనవాయితీ. గురువారం పట్టణంలోని 24వార్డుకు చెందిన నజీర్‌ఖాన్, సమీర్‌ఖాన్‌లు పట్టణంలోని 500పేద ముస్లిం కుటుంబాలకు రజాన్ తోఫాను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం రంజాన్ పర్వదినం సందర్బంగా పేదలకు తోఫాను పంపిణీ చేయడం జరుగుతుందని, పేర్కొన్నారు. రంజాన్ పండుగను ప్రతి ముస్లిం కుటుంబం ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు నజీర్‌ఖాన్ పేర్కొన్నారు. పేదలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ప్రతియేటా తమ కుటుంబం రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నట్లు సమీర్‌ఖాన్ తెలిపారు. రంజాన్ తోఫాను పంపిణీ చేసిన నజీర్‌ఖాన్, సమీర్‌ఖాన్‌లకు వార్డు వాసులు అభినందనలు తెలిపారు.



## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన
# ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ..

**మడకశిర, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గురువారం అసెంబ్లీలో శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను వారు సీఎంకు వివరిస్తూ, నియోజకవర్గంలోని పలు సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. 20నెలల కూటమి పాలనలో మడకశిరలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ బలోపేతం, నాయకులు, కార్యకర్తలు, అధికారుల మధ్య సమన్వయం వంటి అంశాలన్నింటిపై సీఎం చంద్రబాబు నాయుడికి వారు అందించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూల స్పందనపై ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## వివాహానికి హాజరైన
# బాణా

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని ఏఎన్ఆర్ గార్డెన్లో గురువారం జరిగిన చవ్వ రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహానికి ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్స్ సెక్రటరీ, ఆలయ మాజీ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.